APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక



కాళేశ్వరంపై సిబిఐ విచారణను పట్టించుకోని కాంగ్రెస్ 2 లో..

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.
-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 06- 08- 2025 | సంపుటి : 15 | సంచిక : 353 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

# జనంలోకి పోదాం!

- అసెంబ్లీలో మూకుమ్మడిగా ఎండగడదాం!
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- కాంగ్రెస్ అబద్ధాలకు కాళేశ్వరం కమిషన్ ముసుగు తొడిగారు
- బీఆర్ఎస్‌పై చేస్తున్న విమర్శలనే నివేదికలో పొందుపరిచారు
- ఎర్రవల్లిలో పార్టీ ముఖ్యనేతలతో భేటీలో కేసీఆర్
- అసెంబ్లీకి స్వయంగా హాజరై వాస్తవాలను వివరించే యోచన
- అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయించాలనే భావన
- నేడు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్న హరీశ్‌రావు

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :**
కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అంతర్భాగమైన మేడిగడ్డ బరాజ్‌లో రెండు పియర్స్ కుంగుబాటును సాకుగా చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం ప్రాజెక్టు స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తోందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్‌రావు మండిపడ్డారు. గతంలో ప్రతిపక్ష పార్టీగా, నేడు అధికార పార్టీగా కాంగ్రెస్ వల్లెవేస్తూ వస్తున్న అబద్ధాలకు పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ముసుగు వేసి బీఆర్ఎస్‌పై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అబద్ధాలను అసెంబ్లీతోపాటు ప్రజాక్షేత్రంలోనూ ఎండగట్టాలని

మిగతా 2వ పేజీలో..





## అసెంబ్లీ వేదికగానే అసలు నిజాలు!

పీసీ ఘోష్ కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీ ఉభయ సభల్లో ప్రవేశపెట్టి చర్చిస్తామని సీఎం రేవంత్ చేసిన ప్రకటనపై ఈ భేటీలో కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. గతంలో అధికారపక్షంగా రాష్ట్రంలో సాగునీటి రంగం స్థితిగతులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో ప్రజలకు వివరించినట్లు గానే కమిషన్ విచారణ నివేదికపైనా స్పందించాలని కేసీఆర్ అభిప్రాయపడ్డట్లు తెలియవచ్చింది. ఈ అంశంపై తానే అసెంబ్లీకి స్వయంగా హాజరై వాస్తవాలను ప్రజల ముందు పెట్టాలనే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఏ తప్పు చేయనందునే పీసీ ఘోష్ కమిషన్ విచారణకు తనతోపాటు హరీశ్‌రావు హాజరై వివరణ ఇచ్చిన విషయాన్ని కేసీఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారని అదే రీతిలో అసెంబ్లీ వేదికగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేసిన విమర్శలు, ఆరోపణలను తిప్పికొట్టాలని

మిగతా 2వ పేజీలో..

# కక్షసాధింపు కమిషన్



- కెసిఆర్‌ను ఇబ్బంది పెట్టే లక్ష్యంతో విచారణ
- అసెంబ్లీలో చర్చకు పెడితే ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం
- తుమ్మడిహట్టి వద్ద నీళ్లు లేవని కేంద్రమే చెప్పింది
- తెలంగాణ భవన్‌లో హరీష్ రావు ప్రజెంటేషన్
- కుట్రల నివేదిక అని కొట్టిపారేసిన హరీష్ రావు

**హైదరాబాద్- నీలగిరివార్త:**
కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన తాజా నివేదికను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. గత 20నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి రాజకీయ కక్షలు సాధించేందుకే కమిషన్‌లను ఏర్పాటుచేస్తున్నారని ఆయన ఆరోపించారు. డబ్బులు దంచుకోవడానికీ, ప్రతిపక్షాలపై కేసులు పెట్టడానికీ ఈ కమిషన్‌లు సాధనంగా మారాయనారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక రిపోర్ట్, బీఆర్ఎస్ రజతోత్సవ సభ ముందు ఒక రిపోర్ట్, స్థానిక ఎన్నికల ముందు ఇంకో రిపోర్ట్.. ఇవన్నీ కుట్రలో భాగం. మాకు నోటీసులు రాకముందే మీడియాకు లీకులు ఇచ్చారు. 60 పేజీల రిపోర్ట్ కుట్రతో బయట పెట్టారు. అసలు 650

మిగతా 2వ పేజీలో..



## ఆ పథకాన్ని ముట్టుకుంటే మాడి మసే!

2 లో..

- హైదరాబాద్ ప్రజలు సిద్ధంగా ఉన్నారు : కేటీఆర్
- సాగునీరివ్వలేని దద్దమ్మ సర్కారు
- తాగునీటికి పాతరేసే ప్రయత్నం



2 లో..

## కాంగ్రెస్ నేతలు ఢిల్లీబాట

- బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి
- జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర మంత్రుల ధర్నా!

## పదవీ, పైసలు రేవంత్ రెడ్డికేనా?



- కాక పుట్టిస్తున్న కోమటిరెడ్డి వ్యాఖ్యలు?
- కొడంగల్‌కు 5వేల కోట్లు తీసుకెళ్లినప్పటి నుండి నిద్రపట్టడం లేదు
- కనీసం పదవి లేకున్నా పైసలన్నా మునుగోడుకు రావాలి కదా?
- వేరే పార్టీ నుండి వచ్చిన వాళ్లకు నాకన్నా చిన్నవారికి పదవులిచ్చారు

2 లో..



## ఇవిఎంలపై పోయిన విశ్వసనీయత


- బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు జరపండి
- బీహార్‌తో దీనిని ప్రారంభించండి
- కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీలో బిఆర్ఎస్ డిమాండ్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
భారతదేశంలో ఇకపైన జరిగే ప్రతి ఎన్నిక బ్యాలెట్ పేపర్ విధానంలోనే జరగాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. బ్యాలెట్ విధానాన్ని బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేటీఆర్ కోరారు. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ నేతల బృందం కేటీఆర్ నేతృత్వంలో ఈసీ అధికారులతో సమావేశం అయింది. దేశంలో ఎన్నికల వ్యవస్థ, నూతన సంస్కరణలు, ఎన్నికల నియమావళి వంటి అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగానే టిఆర్ఎస్ పార్టీని సమావేశానికి ఆహ్వానించింది. కేంద్ర ఎన్నికల సంఘంతో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ బృందం పలు కీలక అంశాలను ప్రస్తావించింది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు బ్యాలెట్ ద్వారా ఎన్నికలు

మిగతా 2వ పేజీలో..

# బిఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం పెద్ద ఉదాహరణ

- అన్ని విషయాలు అసెంబ్లీలో పెట్టి చర్చిస్తాం
- బుకాయింపు రాజకీయాలు చేస్తే ప్రజలు ఊరుకోరు
- మంత్రి పొంగులేటి హెచ్చరిక



**ఖమ్మం- నీలగిరివార్త :**
కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కేబినెట్ అనుమతులు ఉన్నాయనడం అవాస్తవం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అవినీతికి ఈ ప్రాజెక్ట్ పెద్ద ఉదాహరణ అని అన్నారు. బిఆర్ఎస్ నేతలు ఇంకెంతకాలం ప్రజలను మభ్య పెడతారని అన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్, మాజీమంత్రి హరీష్‌రావు ఏం చేశారన్నది కమిషన్ నివేదికలో స్పష్టంగా ఉందని తెలియజేశారు. బిఆర్ఎస్ నేతలు కంగారుపడొద్దని అన్ని వివరాలు అసెంబ్లీ ముందు ఉంచుతామని చెప్పారు. కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ తర్వాత నిర్ణయం తీసుకుంటామని సూచించారు. కాళేశ్వరం పేరుతో కెసిఆర్ డబ్బు దోచుకున్నారని ముందే చెప్పామని అన్నారు. పిసి ఘోష్ నివేదికలో అన్నీ వివరంగా ఉన్నాయని, దోచుకున్న డబ్బుతో మళ్లీ బిఆర్ఎస్ నేతలు జనంలోకి వస్తారని పేర్కొన్నారు. డబ్బు తీసుకుని బిఆర్ఎస్ చెంపలు చెళ్లుమనిపించాలని పొంగులేటి స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గత ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ద్వారా తెలిసిందని

మిగతా 2వ పేజీలో..



## 3లక్షల టన్నుల యూరియా ఇవ్వండి

- కేంద్ర ప్రభుత్వానికి మంత్రి తుమ్మల లేఖ
- ఆగస్టులో వినియోగం పెరుగుతుందని సూచన
- తక్షణం విడుదల చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి

2 లో..



## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

- రెండేళ్లు బయట ఉన్నంత మాత్రాన స్థానికేతరుడా?
- ప్రభుత్వ తీరును ప్రశ్నించిన చీఫ్ జస్టిస్ గవాయ్
- తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం

2 లో..

# దేశానికి ఆదర్శంగా పి-4

- పేదరిక నిర్మూలనలో అతిపెద్ద ముందడుగు
- సాయం కోసం ఎవ్వరినీ బలవంతం చేయొద్దు
- అధికారులకు సిఎం చంద్రబాబు సూచన



**అమరావతి- నీలగిరివార్త :**
పేదరిక నిర్మూలనకు రాష్ట్రంలో చేపట్టిన పీ-4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యమని చెప్పారు. సచివాలయంలో పీ-4 కార్యక్రమంపై మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీ-4 కార్యక్రమాన్ని ఈనెల 19 నుంచి అమలు చేయాలని నిర్ణయించినట్లు సీఎం తెలిపారు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదన్నారు. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది. బంగారు కుటుంబాలకు కావాల్సింది భావోద్వేగాలతో కూడిన బంధం, చేయూత మాత్రమే. సీఎస్ఆర్ నిధులతో బిల్ గేట్స్‌తోపాటు వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటుంబాలను ఆదుకోవడటమే లక్ష్యంగా పీ-4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం. బంగారు కుటుంబాలను ఆదుకోవడంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా

మిగతా 2వ పేజీలో..



## ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నాం

- చేతల ప్రభుత్వమని చేసి చూపుతున్నాం
- ఐటీ, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**మేడ్చల్- నీలగిరివార్త :**
అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలంగాణ ఐటీ, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మాటలతో కాకుండా పనుల చేసి తమది చేతల ప్రభుత్వమని చెబుతున్నామని అన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని ఐదు మండలాల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, కలెక్టర్ మనుచౌదరితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని చెప్పారు. పేదవాడు ఆత్మగౌరవంతో

మిగతా 2వ పేజీలో..

## ఆరు లైన్లుగా విజయవాడ హైవే

- కేంద్రమంత్రి గడ్కరిని కలిసి కోరిన మంత్రి
- తమ్ముడికి మంత్రిపదవి ఇప్పించే స్థాయి కాదన్న కోమటిరెడ్డి

మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరించాలని కేంద్ర గడ్కరీని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికోరారు.

2 లో..



## బావిలో దూకి కుటుంబం ఆత్మహత్య

- అన్నాచెల్లెలు దుర్మరణం
- చీమల్‌దరి గ్రామంలో సంఘటన
- భార్యభర్తల మధ్య గొడవే కారణం

వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలంలో ఓ విషాదం చోటుచేసుకుంది.

2 లో..



# రేవంత్ రెడ్డితో కోమటిరెడ్డికి ఎందుకు పడడం లేదు?

- రేవంత్ రెడ్డితో కోమటిరెడ్డికి చెడింది ఎక్కడ?
- రేవంత్ రెడ్డి పై రాజగోపాల్ రెడ్డి ధిక్కారానికి కారణమేంటి?
- కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రవర్తన పై కన్ను వేసిన అధిష్టానం?



**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :** సీఎం రేవంత్ రెడ్డి ఏం మాట్లాడినా, దానిని వ్యతిరేకిస్తూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ట్వీట్ చేయడంతో వార్తలకెక్కుతున్నాడు. గతంలో రేవంత్ రెడ్డిపై బహిరంగంగా విమర్శలు చేసిన రాజగోపాల్ రెడ్డి ప్రస్తుతం ట్వీట్ లు మాత్రమే చేస్తున్నారు. తాజాగా సోషల్ మీడియాపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉటంకిస్తూ కోమటరెడ్డి బ్రదర్ చేసిన ట్వీట్ మళ్లీ చర్చకు దారి తీసింది. దానికి కారణాలు ఏమైనా, రేవంత్ రెడ్డిని విమర్శించేందుకు మాత్రం మంత్రి పదవి ఇవ్వలేదనే కోపమే అని అంటున్నారు.

### ధిక్కారానికి కారణమేంటి?

గతంలో కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరి ఎన్నికల్లో ఓటమి చవిచూసిన ఆయన తిరిగి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరారు. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో కాంగ్రెస్ లో చేరిన ఆయనకు సమయం అనుకూలించలేదు. పీసీసీ పగ్గాలు రేవంత్‌రెడ్డికి అప్పగించిన తర్వాత ఏకంగా అప్పటి ఇంచార్జికి డబ్బులు ఇచ్చి పదవి కొనుక్కున్నాడని రేవంత్‌పై చేసిన విమర్శ కాంగ్రెస్‌లో కలకలం సృష్టించింది. అది మొదలు రేవంత్ రెడ్డిపై విరుచుకు పడడమే పనిగా పెట్టుకొని, ఎన్నికల వరకు రేవంత్ రెడ్డిపై విమర్శల పరంపర కొనసాగించాడు. తానొకటి తలిస్తే దైవం ఒకటి తలచినట్లుగా రేవంత్ రెడ్డి ఆయన చేసిన విమర్శలను పెద్దగా లెక్కచేయలేదు. తన లక్ష్యం వైపు మాత్రమే దూసుకెళ్లాడు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తరువాత సీఎం రేసులో సైతం తాను ఉన్నట్లు రాజ గోపాల్ రెడ్డి ప్రచారం చేసుకున్నారు. అధిష్టానం కూడా తమవైపు చూస్తున్నారని కలలు కన్నాడు. కానీ అందుకు గ్రౌండ్ వర్క్ కూడా చేయని కోమటి బ్రదర్స్ ఆ పదవిని ఆశించడం. తమకు తామే మీడియాలో ప్రొజెక్ట్ చేసుకోవడం వరకే పరిమితమయ్యారు. కానీ రేవంత్ రెడ్డిని అధిష్టానం ముఖ్యమంత్రిని చేసిన తరువాత ఒక్కసారిగా ఆ మాయ నుంచి బయటికి వచ్చిన కోమటి బ్రదర్స్ తమ స్థానం ఏంటో తెల్సుకున్నారు.

### కోమటిరెడ్డి బ్రదర్స్‌పై అధిష్టానం కన్ను

కోమటిరెడ్డి బ్రదర్స్ ఏవిధంగా వ్యవహరిస్తున్నారు. పార్టీపై ఎంత విశ్వాసంలో ఉన్నారు. అనే విషయంలో అధిష్టానం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వీటివల్ల పార్టీకి ఎంత లాభం, ఎంతవరకు నష్టం అనే విషయాలపై ఎప్పటికప్పుడు వారి కార్యకలాపాలను అధిష్టానం బేరీజు వేసుకున్నట్లు తెలుస్తోంది. మారుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా వారు చేస్తున్న ప్రతీ కామెంట్‌ను పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంలో మౌనం వహించడం తప్ప గత్యంతరం లేదనే సత్యం తెలుసుకోవాలని ఆయన శ్రేయోభిలాషులు భావిస్తున్నారు.

## పదవీ, పైసలు రేవంత్ రెడ్డికేనా?

### కాక పుట్టిస్తున్న కోమటిరెడ్డి వ్యాఖ్యలు?

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి పై హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామంలో 33/11 కేవి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌కు 5000 కోట్ల రూపాయల నిధులు తీసుకుపోయిన నాటి నుండి తనకు నిద్రపట్టడం లేదని రాజగోపాల్ రెడ్డి అన్నారు. పదవి, పైసలు అన్ని ఆయనే తీసుకుపోతున్నారని, కనీసం పదవి లేకున్నా పైసలన్నా మునుగోడుకు రావాలి కదా అని కామెంట్ చేశారు. ఎల్‌బీనగర్ నుంచి పోటీ చేస్తే నాకు మంత్రి పదవి వచ్చేది. మునుగోడు ప్రజల కోసం నేను మంత్రి పదవి వదులుకున్నాను. వేరే పార్టీ నుండి వచ్చిన వాళ్లకు పదవులు ఇచ్చారు. నాకన్నా చిన్న వారికి పదవులు ఇచ్చారు. మీరు ఎంపీ గెలిపించుకో అంటే గెలిపించాను. నేను ఎవరి కాళ్లు మొక్కి పదవి తెచ్చుకోవాలనుకోవట్లేదు. మనసు దిగజార్చుకొని బతకడం నాకు తెలియదు. మునుగోడు ప్రజలు తలదించుకునే పని ఏనాడు చేయను అని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు.



## కాంగ్రెస్ నేతలు ఢిల్లీబాట

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు, పంచాయితీ ఢిల్లీకి చేరింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ ఎంపీలు మంగళవారం లోక్ సభలో వాయిదా తీర్మానం ఇచ్చారు. 42శాతం బీసీ రిజర్వేషన్లపై చర్చించాలంటూ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఈ వాయిదా తీర్మానం అందించారు. మరోవైపు పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డు పట్టుకుని నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు.

### జంతర్ మంతర్ వద్ద ధర్నా!

మరోవైపు రేపు బీసీ రిజర్వేషన్ల సాధనకు జంతర్ మంతర్ వద్ద ధర్నాకు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రతి జిల్లా నుంచి 25మంది ముఖ్య నేతలు ఢిల్లీకి వెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మిగతా మంత్రులు నేడు మంగళవారం ఢిల్లీకి చేరుకుంటారు. రేపు జంతర్ మంతర్ ధర్నా అనంతరం, ఎల్లుండి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుస్తారు.

## ఆ పథకాన్ని ముట్టుకుంటే మాడి మసే!

### హైదరాబాద్ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కేటీఆర్



**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :** రైతులకు సాగునీరు ఇవ్వలేని ఈ దద్దమ్మ సర్కారు, ఇప్పుడు హైదరాబాద్‌లో ఉచిత తాగునీటి పథకానికి కూడా పాతరేయాలని చూడటం ముఖ్యమంత్రి మూర్ఖత్వానికి పరాకాష్ట అంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇప్పటికే హైడ్రా వంటి దిక్కుమాలిన నిర్ణయాలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీసి తీరని నష్టాన్ని కలిగించారు. ఇప్పుడు హైదరాబాద్ లో ఉచిత తాగునీటి పథకానికి కూడా పాతరేయాలని చూడటం ముఖ్యమంత్రి మూర్ఖత్వానికి పరాకాష్ట అంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.

## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

### తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** తెలంగాణ స్థానికత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసంది. దీనిపై తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. విద్యార్థుల పిటిషన్‌పై విచారించి తగిన నిబంధనలు రూపొందించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్థానికత అంటే ఏమిటి? ఎవరు దీని పరిధిలోకి వస్తారు? అందుకు ఉన్న పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. దీంతో హైకోర్టు తీర్పును విద్యార్థులు సుప్రీంలో సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రెండేళ్లు బయట ప్రాంతంలో చదువుకోవడానికి వెళితే తప్పేంటని విచారణ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. పదేళ్లు స్థానికంగా ఉండి.. రెండేళ్లు బయటకు వెళితే స్థానికత ఎలా కోల్పోతారని ప్రశ్నించారు. వాదనల అనంతరం తీర్పు రిజర్వు చేస్తున్నట్టు సీజేఐ ధర్మాసనం తెలిపింది.

## ఆరు లైన్ల రహదారిగా విజయవాడ హైవే

- కేంద్రమంత్రి గడ్కరిని కలిసి కోరిన మంత్రి
- తమ్ముడికి మంత్రిపదవి ఇప్పించే స్థాయి కాదన్న కోమటిరెడ్డి

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరించడంతో పాటు- సర్వీస్ రోడ్లను నిర్మించాలని కేంద్ర గడ్కరీని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికోరారు. కేంద్ర మంత్రి గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశమయ్యారు. వచ్చే వారం ప్రధాన మంత్రితో సమావేశం అవనున్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై గడ్కరీతో సుదీర్ఘంగా చర్చిం చారు. మంత్రితోపాటు తెలంగాణ ఎంపీలు పాల్గొన్నారు. అనం తరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం గురించి ప్రయత్నాలు చేస్తున్నాం. ప్లాన్స్ జరుగుతున్నాయ న్నారు. పటౌడీ హౌస్‌లో రెండు నెలల్లో పనులు మొదలు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో అనుమతుల కోసం కొంత ఆలస్యం అవుతోందన్నారు. రాజగోపాల్ రెడ్డి ఎపిసోడ్ పై మంత్రి స్పందించారు. నేను మా సోదరుడికి మంత్రి పదవి ఇప్పించే స్టేజ్ లో లేను. కేంద్ర పెద్దలు మాటిచ్చిన విషయం నాకు తెలియదు. నా చేతుల్లో ఏం లేదు. అధిష్టానం, ముఖ్యమంత్రి మంత్రి పదవుల విషయంలో నిర్ణయాలు తీసుకుంటారు. నేను ఢిల్లీకి రాలేదు. మంత్రి పదవి అడగలేదు అని స్పష్టం చేశారు.

## బావిలో దూకి కుటుంబం ఆతహ్మాహత్య

**వికారాబాద్-నీలగిరివార్త :** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలంలో ఓ విషాదం చోటు-చేసుకుంది. చీమల్ దరి వద్ద అన్నా, చెల్లెలు బావిలో దూకి చనిపోయారు. చీమల్‌దరి గ్రామంలోని ఓ వెంచర్ లో దంపతులు పని చేస్తున్నారు. దంపతుల మధ్య జరిగిన గొడవ తారాస్థాయికి చేరుకుంది. భర్తతో గొడవ పడిన భార్య అలివేలు మనస్థాపానికి చెంది బావిలో దూకింది. భార్యను రక్షించాలని వెంటనే భర్త మాసయ్య బావిలో దూకాడు. అన్న, వదినను మునిగిపోవటం చూసి వారిని రక్షించేందుకు చెల్లెలు నాగమ్మ బావిలో దూకింది. బావిలో పడిన ముగ్గురిని బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. మొదట బావిలో దూకిన భార్య అలివేలు పరిస్థితి విషమంగా ఉంది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మాసయ్య, చెల్లెలు నాగమ్మ మృతి చెందారు. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 3లక్షల టన్నుల యూరియా ఇవ్వండి

- కేంద్ర ప్రభుత్వానికి మంత్రి తుమ్మల లేఖ
- ఆగస్టులో వినియోగం పెరుగుతుందని సూచన
- తక్షణం విడుదల చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి

**హైదరాబాద్- నీలగిరివార్త :** రాష్ట్రంలో ఆగస్టు నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని, దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రానికి తగినంత యూరియా సరఫరా చేయాలని కేంద్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ నెలలో ధాన్యం, పత్తి, మక్క వంటి పంటలకు యూరియాను పైపాటు-గా వాడుతారని, ఇలాంటి పరిస్థితులలో యూరియా సరఫరాలో ఎలాంటి ఆలస్యం తలెత్తిన పంటల దిగుబడులపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశముందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. అయితే, ఆగస్టు నెలలో పంటల అత్యధిక యూరియా వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతోందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. గత ఏప్రిల్ 1వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు రాష్ట్రానికి 6.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 4.51 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా మాత్రమే జరిగిందన్నారు. ఇదే సమయంలో ఏప్రిల్ ప్రారంభం నాటి నిల్వలు కూడా వాడుకొని 5.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు విక్రయించడం జరిగిందని తెలిపారు.

## కక్షసాధింపు కమిషన్

మొదటిపేజీ తరువాయి..

పేజీల రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెట్టండి, చీల్చి చెండాడుతాం అని అన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికలో కేంద్ర ప్రభుత్వాన్నే తప్పు పట్టినట్లు ఉందని హరీష్ విమర్శించారు. కమిషన్ ఒకవైపే విని ఇచ్చిన రిపోర్ట్ ఇది. ఇది ట్రాష్, బేస్‌లెస్. గతంలో ఇందిరాగాంధీ, చంద్రబాబు మీద వచ్చిన రిపోర్టులు న్యాయస్థానాల్లో నిలబడలేదు. ఇవి కూడా నిలబడవని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయని అని హరీష్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారు. కానీ నిజం ఏమిటంటే, సర్ ఆర్థర్ కాటన్‌ను ఎలా పూజిస్తారో, భవిష్యత్తులో కేసీఆర్‌ను కూడా అలాగే పూజిస్తారు. సీఎం రేవంత్‌కీ ఇది తెలుసు. అందుకే మొన్న గంధమల్ల ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టాడని అన్నారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు పెట్టడమే కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు అని హరీష్ ఆరోపించారు. ఆ నిర్ణయాన్ని మార్చి మెడిగడ్డకు తీసుకెళ్లిన విషయాన్ని సీడబ్ల్యూసీ కూడా ఆమోదించింది. కాళేశ్వరం డిపిఆర్‌లో అన్నీ క్లియర్‌గా చెప్పాం. నీళ్లు లేక మార్పులు చేయాల్సి వస్తుందని బహిరంగంగానే ప్రకటించాం. కేబినెట్ నిర్ణయం ప్రకారమే ఇది జరిగింది. 2016 జూన్ 3న కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఈ అంశంపై పూర్తి వివరణ ఇస్తామని హరీష్ సవాల్ విసిరారు. మీకు దమ్ముంటే మైక్ కట్ చేయకుండా మాట్లాడనివ్వాలి. ఆధారాలతోనే చర్చిస్తాం. ఇవాళ కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. తెలిస్తే ఇంకా ఆధారాలు సేకరించేవాళ్లం అని వ్యాఖ్యానించారు.

## ఇవిఎంలపై పోయిన విశ్వసనీయత

మొదటిపేజీ తరువాయి..

నిర్వహిస్తున్నాయని గుర్తుచేసింది.. భారత్ లో ఈవీ ఎంల ద్వారా జరుగుతున్న ఎన్నికల పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితుల్లో, ఈవీఎంలను పక్కనపెట్టి బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. నవంబర్ లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరినట్లు- కేటీ-ఆర్ తెలిపారు. అంతేకాదు ఎన్నికలు వస్తే చాలు రాజకీయ పార్టీలు అడ్డగోలు వాగ్దానాలు చేస్తున్నాయని, వాటిని అధికారంలోకి వచ్చాక అమలు చేయకపోతే చర్యలు కూడా తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని బిఆర్ఎస్ కోరింది. మరోపక్క బీహార్ లో జరిగిన ఓట్ల జాబితా సమగ్ర సర్వేపై కూడా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినట్టు- తెలిపారు. ముఖ్యంగా ఓట్లు- తొలగించేటటువంటి పక్రియను బూత్ స్థాయి నుంచి అన్ని రాజకీయ పార్టీలను అఖిలపక్షంగా ఏర్పాటు- చేసి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనర్హుడికి ఒక ఓటు- వచ్చినా సరే, ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు- కోల్పో వద్దన్నారు కేటీ-ఆర్. ఎన్నికల గుర్తులు నుంచి తమ పార్టీ సింబల్ అయిన కార్ గుర్తును పోలి ఉన్న గుర్తులను తక్షణమే తొలగించాలని.. గతంలో జరిగిన పలు ఎన్నికల్లో పోలివున్న గుర్తులవల్ల తమ పార్టీ అభ్యర్థులు నష్టపోయారని కేటీఆర్ గుర్తు చేశారు..

## జనంలోకి పోదాం!

మొదటిపేజీ తరువాయి..

పార్టీ నేతలను ఆదేశించారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎర్రవల్లి నివాసంలో కొన్ని రోజులుగా పార్టీ కీలక నేతలు కె. తారక రామారావు, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డితో వరుస భేటీలు జరుపుతున్న కేసీఆర్ కూడా వారితో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. బీజేపీ ప్రేరేపిత జాతీయ డ్యామ్‌ల భద్రత ప్రాధికార సంస్థ (ఎన్డీఎస్ఏ) ను అడ్డుపెట్టుకొని తయారు చేయించిన నివేదికపై ప్రజలకు వాస్తవాలు వివరించాలని కేసీఆర్ ఆదేశించినట్లు

### నేడు కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ఎంచుకున్న అంశాలను మాత్రమే కేబినెట్‌లో ప్రభుత్వం చర్చించినట్లు బీఆర్ఎస్ అభిప్రాయపడుతోంది. సోమవారం కేబినెట్‌లో చర్చించిన కమిషన్ సంక్షిప్త నోట్‌లోని అంశాలను పార్టీ నేతలకు వివరించి ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని భావి స్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ ముఖ్య నేతలకు కమిషన్ నివేది కలోని డొల్లతనాన్ని, రేవంత్ సర్కారు కుట్రలను ప్రజలకు విడ మర్చి చెప్పాలని హరీశ్‌రావును కేసీఆర్ ఆదేశించినట్లు తెలి సింది. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంట లకు హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో కమిషన్ నివేదికపై ప్రభుత్వ కార్యదర్శుల త్రిసభ్య కమిటీ ఇచ్చిన సంక్షిప్త నివేదికలో పేర్కొన్న వివరాల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వ నున్నారు. ఈ ప్రజెంటేషన్‌ను పార్టీ నేతలు వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని కేడర్‌ను కేటీఆర్ ఆదేశించారు. ప్రజెంటేషన్ అనం తరం ముఖ్య నేతలు ఎక్కడికక్కడ జిల్లా కేంద్రాల్లో ప్రెస్‌మీట్‌లు పెట్టి ప్రభుత్వ తీరును ఖండించాలని నిర్దేశించారు.



### నేడు ఢిల్లీకి కేటీఆర్

కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధి బృందం మంగళవారం ఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో జరిగే సమావేశానికి హాజరు కానుంది. ఎన్నికల సంస్కరణలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళితోపాటు వివిధ పార్టీలు సమర్పించిన పెండింగ్ ప్రతిపాదనలపై చర్చలు జరగనున్నాయి.

## అసెంబ్లీ వేదికగానే అసలు నిజాలు!

మొదటిపేజీ తరువాయి..

ఆయన భావిస్తున్నట్లు తెలిసింది. అసెంబ్లీ సమావేశాల అనంతరం ప్రభుత్వం వ్యవహరించే తీరునుబట్టి అవసరమైతే సుప్రీం కోర్టును కూడా ఆశ్రయించే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీతో కుమ్మక్కై కక్షపూరిత చర్యలకు పాల్పడితే అనుసరించాల్సిన వ్యూహంపైనా కేసీఆర్ ఈ భేటీలో చర్చించినట్లు తెలియవచ్చింది.

## బిఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం పెద్ద ఉదాహరణ

మొదటిపేజీ తరువాయి..

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల కాళేశ్వరం కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన నేపథ్యంలో మంత్రి స్పందించారు. మంగళవారం ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో మంత్రి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ఇందిరమ్మ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు.

## దేశానికి ఆదర్శంగా పి-4

మొదటిపేజీ తరువాయి..

స్వచ్ఛందంగానే జరుగుతుంది. ఎక్కడా ఎవరినీ బలవంతం చేయొద్దని అన్నారు. మంచి కార్యక్రమాలు అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నిస్తారు. ప్రజల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తారు. గతంలో జన్మభూమి, శ్రమదానం ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. కొందరికి ఆర్థిక వనరులున్నా పేదల్ని ఆదుకోవడానికి మనసు రాదు. కొందరికి మనసు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. అలాంటి వారిని గుర్తించాలి. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే.. రేపు మార్గదర్శి అవ్వొచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు పీ-4 ద్వారా అదనపు సాయం అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనలు రేకెత్తించాలని అన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

బతికేలా రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందజేస్తున్నామన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 40 వేల రేషన్ కార్డులు అందించామని.. మరో 60 వేల దరఖాస్తుల పరిశీలన పూర్తికాగానే అందజేస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో 'మీ సేవ' కేంద్రాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీ హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమయ్యామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసి వారికి సాంకేతిక పరిజ్ఞాన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు- తెలిపారు.

## కాళేశ్వరంపై సిబిఐ విచారణను పట్టించుకోని కాంగ్రెస్

### బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు

**పెద్దపల్లి- నీలగిరివార్త :** కాళేశ్వరం నివేదిక లీకులను పట్టించుకోమని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావు తెలిపారు. అసెంబ్లీలో కాళేశ్వరం నివేదిక పెట్టిన తర్వాతే స్పందిస్తామని, కాళేశ్వరం నివేదిక ప్రభుత్వానిదా..కాంగ్రెస్‌దా అని చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. మొదటి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని బిజెపి చెబుతుందన్నారు. సిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కానీ దీనిపై కాంగ్రెస్ వెనకడుగు వేసిందన్నారు. నిజాయితీగా, చిత్తశుద్ధితో విచారణ జరగాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని, బిసి జాబితాలో ముస్లింలను కలపొద్దని కాంగ్రెస్ ను కోరారు. కాంగ్రెస్ కు బిసిలపై ప్రేమ ఉంటే మహేశ్వర్ గౌడ్ ముఖ్యమంత్రిని చేయాలని రాంచందర్ రావు పలుమార్లు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# సమగ్ర శిక్ష అభియాన్ లో అక్రమ బదిలీలు!!??

-తప్పుడు బాటలో అధికారులు!???-అనునయులకు కోరుకున్న చోట బదిలీలు????

-రిలీజింగ్ ఆర్డర్ లేకుండా జాయినింగ్లు,???-అడిగితే నోరు మెదపని అధికారులు?!??

-కౌన్సిలింగ్ పెట్టారు... మ్యూచువల్ బదిలీ ఇచ్చారు!!?-పొంతన లేని సమాధానాలు చెబుతున్న అధికారులు????

**అనకాపల్లి/ రాంబిల్లి.**

**నీలగిరి వార్త ప్రతినిధి**




ఇటీవల జరిగిన సమగ్ర శిక్ష అభియాన్ బదిలీలలో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఆ శాఖలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు బదిలీల ప్రక్రియ చేపట్టారు. అయితే సిబ్బంది కి కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేయాల్సి ఉంది, లేకపోతే మ్యూచువల్ బదిలీలు చేయాలని నిబంధనలు ఉన్నాయి. కానీ సంబంధిత అధికారులు చేతులు తడుపుకొని తమకు నచ్చినట్లు తమకు అనుకున్న వారికి కోరుకున్న చోటుకు బదిలీలు చేశారని ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి. సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా, సి ఆర్ ఎం టి, డి టి ఓ, ఎం ఐ ఎస్, పి టి ఐ,లుగా నియమించబడ్డ సిబ్బంది కాంట్రాక్టు పద్ధతిలో విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్నారు. విద్యా శాఖలోనే కాకుండా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కూడా వివిధ కేడర్లలో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ఇటీవల బదిలీలు జరిగాయి. ఈ బదిలీ లోనే సంబంధిత అధికార కార్యాలయ సిబ్బంది చక్రం తిప్పి అక్రమాలకు పాల్పడ్డారని విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. ఈ బదిలీలలో మ్యూచువల్, క్లియర్ వేకెన్సీ ద్వారా బదిలీలు చేపట్టారని తెలుస్తోంది. వీరిలో సీనియార్టీ ప్రాతిపదికన మ్యూచువల్ లేదా క్లియర్ వేకెన్సీ కి అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలుస్తోంది. కానీ ఇక్కడే అసలు అవుకలు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఉదాహరణకు రాంబిల్లి పనిచేస్తున్న డేటా ఆపరేటర్ మునగపాక మండలంలో ఖాళీ గా ఉండడంతో అక్కడికే అప్లై చేశాడు ఆ ప్లేస్ లో ఎవరూ లేనందున ఇచ్చారు. కానీ విచిత్రం ఏమిటి అంటే మునగపాక లో ఆపరేటర్ గా పని చేస్తున్న వ్యక్తికి చీడికాడలో పనిచేస్తున్న వ్యక్తికి మ్యూచువల్ ట్రాన్స్ఫర్ చేశారంట మ్యూచువల్ ట్రాన్స్ఫర్ అంటే ?చీడికాడలో పనిచేసే వ్యక్తికి మునగపాక, రాంబిల్లిలో పనిచేస్తున్న వ్యక్తికి చీడికాడ దీన్ని మ్యూచువల్ ట్రాన్స్ఫర్ అన్నారు. రాంబిల్లి మండలంలో ఒక్క వ్యక్తి మాత్రమే పని చేస్తున్నారు. పని భారం ఎక్కువ గా అవుతుంది అందుకారణంగా మేము రిలివింగ్ ఇవ్వము అని సదరు మండల విద్యాశాఖ అధికారి అనగా మీరు ఇచ్చే రిలీవింగ్ తో సంబంధం లేదు అని చీడికాడలో వెళ్లి జాయిన్ అయ్యారు. ఇదే విషయం మండల విద్యాశాఖ అధికారీ జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేయగా ఎక్కడ మండలంలో పని భారం ఒక్కరిపై పడుతుందని అడగ్గా సరైన సమాధానం కూడా చెప్పడం లేదని అధికారులు పెదవి విరుస్తున్నారు. రాంబిల్లి మండల విద్యాశాఖ అధికారికి అంతు చిక్కని పెద్ద సమస్య, రిలీవింగ్ సర్టిఫికెట్ కి మేము అవసరం లేనప్పుడు డ్యూటీ సర్టిఫికెట్ కూడా మేము ఇవ్వకపోయినా పర్వాలేదా, జిల్లా కార్యాలయాల్లో ఉన్నతాధికారులతో కలిసి ఉంటే సరిపోతుంది,కదా ఇక్కడ మేమెందుకు అనే సందిగ్ధవస్తలో రాంబిల్లి మండల విద్యాశాఖ అధికారి ఉన్నారన్నది వెల్లడవుతుంది. అయితే ఈ సమస్యపై రాంబిల్లి మండల విద్యాశాఖ అధికారి సూర్యారావును నీలగిరి వార్తా ప్రతినిధి ఫోనులో సంప్రదించగా నిబంధనల ప్రకారం రిలీజింగ్ ఆర్డర్ లేకుండా జాయిన్ చేసుకోకూడదని, అయితే మాకు ప్లేస్మెంట్ లేక బదిలీ అయినా సిబ్బంది స్థానంలో మరొకరిని నియమించక పోవడంతో రిలీజింగ్ ఆర్డర్ ఇవ్వలేదని, అయినప్పటికీ సదరు ఉద్యోగి చీడికాడ మండలం వెళ్లి రిలీవింగ్ ఆర్డర్ లేకపోయినా జాయిన్ అయినట్లు తెలిసింది అన్నారు. చీడికాడ మండల విద్యాశాఖ అధికారి 2 రిలీజింగ్ ఆర్డర్ లేకుండా ఎలా చేర్చుకున్నారు అంత చిక్కడం లేదని, నిబంధనల ప్రకారం రిలీవింగ్ ఆర్డర్ లేకపోతే విధుల్లో చేర్చుకో రాదని ఆయన తెలిపారు, వాస్తవంగా చీడికాడ నుండి బదిలీ అయిన ఉద్యోగికి రిలీవింగ్ ఆర్డర్ ఇచ్చిన ఎంఈఓ 2 రిలీజింగ్ ఆర్డర్ లేకుండా వచ్చిన ఉద్యోగిని ఎలా విధుల్లో చేర్చుకున్నారో అంతుచిక్కడం లేదు. కాగా ఇదే సమస్యపై రాజకీయ నాయకుల దృష్టికి వెళ్లినట్లు తెలుస్తోంది. రాంబిల్లి ఏరియాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే సైతం ఎం ఈ ఓ 2 కు రిలీవింగ్ ఆర్డర్ లేకుండా ఎలా చేర్చుకున్నారు అని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీనికి కూడా చీడికాడ ఎంఏ టు సరైన సమాధానం చెప్పలేదని అధికారులే ఇలా వ్యవహరిస్తే సిబ్బంది ఉద్యోగం ఎలా నిర్వహిస్తారని వారు తప్పుదోవ పట్టరా అని, ప్రతి ఒక్కరికి భవిష్యత్తు నిలబెట్టే విద్యావ్యవస్థ లోనే ఇన్ని అవకతవకలు జరిగితే మిగతా వ్యవస్థల పరిస్థితి ఏంటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనిపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# తల్లిపాల వారోత్సవాలు

**మంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రతి అంగన్వాడి కేంద్రాలు పిహెచ్సి పరిధిలో సచివాలయం స్థాయిలో తల్లిపాల వారోత్సవాలు జరుగుతున్నాయి ఈ సందర్భంగా ముంచింగిపుట్టు అంగన్వాడి సెంటర్ వద్ద కిలగడ పీహెచ్సీ మాకవరం కించాయి పుట్టు లలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం అయినది ఈ సందర్భంగా ముంచంగి పట్టు స్థానిక ఎంపీడీవో మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లిపాలు తాగించడం వల్ల పిల్లలకు మేధాశక్తి అన్ని కొత్త విషయాలలో ఆసక్తి కలుగుతుందని డబ్బాపాలు తాగించడం బిడ్డలకు మేధాశక్తి కుంటుపడుతుందని వీరిద్దరి పిల్లలకు తర్వాత రోజుల్లో వ్యత్యాసం కనిపిస్తుందన్నారు. తల్లిపాలు త్రాగిన బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలియజేశారు అలాగే కించాయి పుట్టు పంచాయతీ సర్పంచ్ తల్లిపాలను ఉద్దేశించి కొన్ని సలహాలు సూచనలు అందించారు ముంచింగి పుట్టు వైద్యాధికారి కె గీతాంజలి తల్లిపాలు ఏ విధంగా పట్టాలి బిడ్డకు పాలు పట్టిన తర్వాత ఏ విధంగా బిడ్డను ఎత్తుకోవాలి తక్కువ బరువుతో పుట్టిన బిడ్డకు ఏ రకంగా ఎత్తుకోవాలన్నది ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే బిడ్డలకు పట్టాలని వివరించారు మరియు టిడిపి కార్యకర్త కిలో సన్యాసమ్మ గారు ఈ తల్లిపాల వారోత్సవాన్ని ఉద్దేశించి కొన్ని సలహాలు సూచనలు అందించటం జరిగింది ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీడీవో ఐసిడిఎస్ సిబ్బంది సూపర్వైజర్స్ అంగన్వాడీ కార్యకర్తలు గ్రామస్తులు హాజరయ్యారు అలాగే కిలగాడ పీహెచ్సీలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి మెడికల్ ఆఫీసర్ శిరీష తల్లిపాల నిర్దేశించి సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమానికి డి పి హెచ్ ఎన్ ఓ జి భూలోకమ్మ తల్లిపాల వారోత్సవానికి పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ స్వర్ణ ఆశా కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ చేనేత దినోత్సవానికి బుట్టా ఫౌండేషన్ ఘన ఆహ్వానం జరిగే వేడుకలకు పూర్వసిద్ధంగా పోస్టర్ ఆవిష్కరణ

**ఎమ్మిగనూరు నీలగిరి వార్త ( ఆగస్టు 5)**

ఎమ్మిగనూరు, పట్టణంలో భారత సంప్రదాయ పరిశ్రమలకు ప్రతీక అయిన చేనేత రంగాన్ని గౌరవించేందుకు, దీనిలో కృషి చేస్తున్న కార్మికుల త్యాగాన్ని స్మరించుకునేందుకు%ొ% బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఈ నెల 7వ తేదీ ఉదయం 10:00 గంటలకు ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాల్లో అట్టహాసంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చేనేత కార్మికుల సన్మానాలు, కళాపరిచయ ప్రదర్శనలు, చర్చా వేదికలు, అవగాహన సదస్సులు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేత ప్రవేశపెట్టిన చేనేతాభివృద్ధి పథకాలపై అవగాహన పెంచే సమావేశాలు కూడా ఇందులో భాగంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మహత్తర వేడుకను పురస్కరించుకుని నేడు అధికారిక పోస్టర్ను విడుదల చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్, జిల్లా చేనేత అధ్యక్షుడు ఎం.కె.శివ కుమార్, నియోజకవర్గ చేనేత అధ్యక్షులు మీసాల బండ నీలకంఠ, ఐటి విభాగ అధ్యక్షులు మాచాని సోమేశ్, జాతీయ కుర్ని యువసేన జిల్లా అధ్యక్షులు మాచాని రఘు, పట్టణ కార్యవర్గ సభ్యుడు గడిగే చంద్ర పాల్గొన్నారు. ఈ చేనేత దినోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యురాలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక , బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "ఈ పర్వదినం ఒక్క రోజు వేడుక కాదు మన సంస్కృతిని, మన సంప్రదాయాన్ని భవిష్యత్తుకు పరిచయం చేసే మార్గదర్శక ఘట్టం. చేనేత రంగంలో సేవలందించిన ప్రతి ఒక్కరినీ గుర్తించాలనే నిబద్ధతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. చేనేత వృత్తిపై అభిమానం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ వేడుకకు హాజరై, చేనేత శ్రామికుల గౌరవాన్ని పెంపొందించేందుకు తోడ్పడాలని నిర్వాహకులు కోరుతున్నారు.



# ఉచిత బస్సులు, అన్న క్యాంటీన్లు మాకెందుకు....!!!!

-మా భూములు రీ సర్వే చేయించండి.-పిల్లలకు పెళ్లిళ్లు చేయలేకపోతున్నాం.

-కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న కనికరించరేం!!- సంక్షేమమే అంటున్నారు. మహిళా సమస్యలు పట్టించుకోవడం లేదు!!!

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

ఉచిత బస్సులు అన్న క్యాంటీన్లు మాకెందుకు, మా గ్రామంలో భూములు రీ సర్వే చేయించండి చాలు అంటూ మహిళలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని వీరభద్రుని పేట లో చోటు చేసుకున్న సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే తమ గ్రామంలో 80 శాతం పూర్తి అయ్యిందని, మిగిలిన 20 శాతం చేయకుండా నిలిపివేశారని గ్రామానికి చెందిన విమలమ్మ, వంటాకు నారాయణమ్మ, సబ్బవరపు కాంతం, సబ్బవరం ధనాజీ, సబ్బవరపు బలరాం, సింగంపల్లి మహేష్, గెద్దాడ నూకలమ్మలు కోరుతున్నారు. మంగళవారం మహిళా రైతులు విలేకరులతో మాట్లాడుతూ తమ గ్రామంలో ప్రభుత్వ బంజరు భూములు అధికంగా ఉండడంతో తమ గ్రామానికి చెందిన భూస్వాములు ఆక్రమించుకున్నారని, అవి ఎక్కడ బయటకు పడతాయో అని రీ సర్వే జరగకుండా నిలిపి వేస్తున్నారన్నారు, తమ గ్రామంలో కొల్లి లక్ష్మి అనే ఆమెకు సెంటు భూమి లేకపోయినా సర్వేనెంబర్ 110/15, సర్వేనెంబర్ 216/2 లో 50 సెంట్లు భూమి ఉన్నట్టు ఆన్లైన్లో నమోదయి ఉందన్నారు. ఇలానే తమ గ్రామంలో ఒకరి భూమి మరొకరి పేరు మీద ఆన్లైన్ చేశారని దీంతో భూములు ఉన్నవారు లేనట్లుగా నమోదు అవుతున్నారని, భూమి లేని వారి పేరు మీద భూమి ఉన్నట్లు చూపిస్తుందని, ఈ సమస్యను పరిష్కరించమని చీడికాడ తహసిల్దార్ కార్యాలయం, నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం, ఆఖరికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కాళ్లు అరిగేలా తిరుగుతున్న రేపు మాకు అంటున్నారే తప్ప రి సర్వే పూర్తి చేయలేదన్నారు. మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం, మహిళలకు కష్టం వస్తే తక్షణమే స్పందిస్తాం అంటూ ప్రకటనలు ఇస్తున్న కూటమి ప్రభుత్వ నేతలు భూ అక్రమార్కులకు సహకరిస్తూ నిజమైన నిరుపేద రైతులకు ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. మహిళా రైతులు పడుతున్న పాట్లు పట్టించుకోని ప్రభుత్వం మహిళా సంక్షేమమే అంటూ ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తుందని తినడానికి తిండి లేదంటే ప్రయాణాలు చేయమన్నట్లు ఉందని, ఇటువంటి అన్నా క్యాంటీన్ వద్దు ఉచిత బస్సు మాకెందుకు, మా గ్రామాల్లో మిగిలి ఉన్న భూముల రీ సర్వే పూర్తి చేయించండని వారు కోరారు. రీ సర్వే ప్రారంభ సమయంలో తమ సచివాలయంలో విధులు నిర్వహించిన విఆర్వో భూస్వాముల అక్రమాలకు సహకరించి పేద రైతులను ఇబ్బందులకు గురి చేశారని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తుంటే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని భావించి రి సర్వే ను నిలిపి వేస్తున్నారు అన్నారు. స్పందనలో దరఖాస్తు చేయగా నవంబర్ నాటికి పూర్తి చేస్తామని సర్వేయర్ చెప్పారని కానీ నేటికీ అతిగతి లేదన్నారు. ఎప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామంలో మిగిలి ఉన్న రి సర్వే ని పూర్తి చేయకుంటే మహిళలంతా కలిసి అనకాపల్లి కలెక్టరేట్ వద్ద నిరాహార దీక్ష చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని వారు ఈ సందర్భంగా తెలిపారు.



# స్పోర్ట్స్ డీఎస్సీ - బూటకపు డీఎస్సీ జాతీయ క్రీడాకారుడు గణేష్


**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

గుట్టు చప్పుడు కాకుండా క్రీడా కోట ఉద్యోగాలకి అమరావతిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్న అధికారులు. అధికారిక వెబ్సైట్లో ఎటువంటి ఇన్ఫర్మేషన్ లేకుండా వెరిఫికేషన్. యూట్యూబ్ ద్వారా తెలుసుకున్న మిగిలిన అభ్యర్థుల లో అలముకున్న గందరగోళం. హెల్ప్ డెస్క్ ఫోన్ చేస్తే కనీసం లిఫ్ట్ చేయని వైనం. వేల మంది క్రీడాకారుల జీవితాలతో ఆడుకుంటున్న అధికారులు. క్రీడాకారుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాజకీయ క్రీడ. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పీజీ బీఈడీ చేసిన క్రీడాకారుడికి కూడా వెరిఫికేషన్ కి మెసేజ్ రాకపోవడం విడ్డూరం అసలు ఏం జరుగుతుంది ఎలా జరుగుతుంది ఎటువంటి ఇన్ఫర్మేషన్ బయటకు తెలియకుండా గుట్టుగా సాగుతున్న క్రీడా ఉద్యోగాల నియామక ప్రక్రియ. అధికారిక వెబ్సైట్లో ఎటువంటి ఇన్ఫర్మేషన్ పెట్టకపోవడం వెనక ఉన్న లోసుగులు ఏమిటి? క్రీడా కోట ఉద్యోగాలు గుట్టు చప్పుడు కాకుండా అమ్మకాలు జరుగుతున్నాయని కొందరి అనుమానం. వీటన్నిటికీ సమాధానం సంబంధిత అధికారులు వెంటనే తెలియజేయాలి అధికారిక వెబ్సైట్లో ఎన్ని క్రీడలకు అర్హత ఇచ్చారు ఎంతమంది క్రీడాకారులను వెరిఫికేషన్ కి పిలిచారు వారి యొక్క అర్హతలు వారి అచీవ్మెంట్స్ ఏమిటి? కేవలం 1:5 పిలవడానికి గల కారణం ఏంటి? క్రీడాకోటాలో 421 పోస్టులకు కేవలం 4000 మంది అప్లై చేసినప్పుడు 4,000 మందికి వెరిఫికేషన్ చేయకపోవడానికి గల కారణం ఏంటి? ఏ జిల్లాకు సంబంధించి ఆ జిల్లాలో వెరిఫికేషన్ పెట్టకుండా గుట్టు చప్పుడు కాకుండా అమరావతిలో పెట్టడానికి మరో కారణం ఏంటి? అవినీతికి తావు లేకుండా నిష్పక్షపాతంగా ఈ విషయాలు పై వెంటనే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. లేనియెడల న్యాయపోరాటానికి స్పోర్ట్స్ డీఎస్సీ అభ్యర్థులు సిద్ధం.

## హాలహర్వి గ్రామం దేశాయి చెరువు కు ఎమ్మెల్యే డాక్టర్ జయనగేశ్వర్ రెడ్డి జల హారతి ఇచ్చారు

**యెమ్మిగనూరు నీలాగిరి వార్త (ఆగష్టు 5)**

నందవరం మండలం హాలహర్వి గ్రామంలోని దేశాయ్ చెరువుకు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు జలహారతి ఇచ్చారు. అనంతరం నీటిని దిగువకు విడుదల చేశారు. రైతుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని, కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఏకలవ్య పాఠశాలను నూతన భవనంలోకి మార్చండి

పెదబయలు వైటీసీలో నడుపుతున్న ముంచంగిపుట్టు ఏకలవ్యలో అరకొర వసతులతో విద్యార్థిని విద్యార్థుల అవస్థలు.

**ముంచంగిపుట్టు, నీలగిరి వార్త ప్రతినిధి**

ముంచంగిపుట్టు ఏకలవ్యను లబ్బూరు సమీపంలో గల ఏకలవ్య నూతన భవనంలోనికి విద్యార్థిని విద్యార్థులకు తరలించాలని ఏకలవ్య పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, ఎస్ఎంసి కమిటీ సభ్యులుమంగళవారం వైటిసిలో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పాఠశాల తరలింపుపై ఇచ్చిన హామీలపై, ప్రస్తుతం నడుపుతున్న ఏకలవ్య పాఠశాల పరిస్థితులపై, ఏకలవ్య నూతన భవనంలో తరలిస్తే విద్యార్థిని విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్, కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మండలంలో గల లబ్బూరు సమీపంలో నూతనంగా నిర్మించిన ఏకలవ్య పాఠశాల భవనములోనికి తరలిస్తే విద్యార్థిని విద్యార్థులకు వసతి సదుపాయాలతో పాటు అన్ని విధాల సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులకు కొన్ని సమస్యలు తీరుతుందన్నారు. ఎస్ఎంసి కమిటీ బృందం శనివారం నిర్మాణంలో ఉన్న ఏకలవ్య నూతన భవనమును పరిశీలించమని, ప్రస్తుతం నడుపుతున్న వైటిసి లో కంటే నూతనంగా నిర్మితమైన భవనములోనే అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఇచ్చిన హామీ చొప్పున ఆగస్టు నెలలోనే పాఠశాల విద్యార్థులను తరలించాలని అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ ను పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ప్రహరి గోడ నిర్మాణంలో ఉందని, అవి త్వరతిగతిన పూర్తి చేయాలని, తరగతి గదులు కూడ పూర్తీ స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని త్వరలోనే ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళనున్నట్లు ఎస్ఎంసి కమిటీ తెలిపారు. సమావేశం అనంతరం ఏకలవ్య ప్రిన్సిపాల్ సుమన్ మాట్లాడుతూఎస్ఎంసి కమిటీ తీర్మానమును జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని, పాఠశాల తరలింపుకు కృషి చేస్తామని అన్నారు. వైటీసీలో అరకొర వసతులతో విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని, తక్షణమే పాఠశాల తరలింపునకు జాయింట్ కలెక్టర్ హామీ చోపున చొరవ తీసుకోవాలని ఎస్ఎంసి కమిటీ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ఏకలవ్య ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది, ఎస్ఎంసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# కన్నడనాట అత్యాచార కాండ !

ధర్మస్థలి....ప్రజ్వల్ రేవణ్ణ ఈ రెండు పేర్లు దేశానికి ఇప్పుడు బాగా తెలిసిపోయాయి. ముఖ్యంగా కర్నాటక ప్రజల నోళ్లల్లో నిత్యం నానుతున్న పేర్లుగా చెప్పుకోవాలి. రెండూ ఒకే తరహా కేసులుగా చూడొచ్చు. ధ్మస్థలిలో అమ్మాయిలపై అత్యాచారం చేసి చంపేస్తున్నారని, అదృశ్యం అయిన కేసుల్లో ఇప్పటికీ ఆచూకీ దక్కలేదని గుర్తించారు. అనేకమంది అమ్మాయిల మరణాలు ఇప్పటికీ మిస్టరీగానే ఉన్నాయి. ఒకరిద్దరు మాత్రమే ఫిర్యాదు చేశారు. వాటిపై చర్యలు తీసుకోలేదు. ఈ విషయంలో నాటి బిజెపి ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా సీరియస్‌గా లేవు. అందుకే ప్రజల్లో ఉన్న సీరియస్ నెస్ ఇక్కడ కానరావడం లేదు. అందుకే దర్యాప్తు నత్తనడకన సాగిస్తున్నారు. సిట్‌ను వేసినా పెద్దగా ఉపయోగం లేదన్న చర్చ కూడా మొదలయ్యింది. ధర్మస్థలి వ్యవహారంలో పెద్ద తలకాయలు ఉన్నాయని, మాఫియా ఉందని అంటున్నారు. బాగా పలుకుబడి ఉన్న వ్యక్తుల ప్రమేయం ఉండడంతోనే అసలు నిజాలు బయటకు రావడం లేదని తెలుస్తోంది. అయితే ఈ కుంభస్థలం ఎప్పుడో బద్దలు కాక తప్పదు. మాజీ సానిటేషన్ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదుతో కొంత కదలిక వచ్చినా, పాలకుల్లో ఏ మాత్రం చిత్తశుద్ధి లోపించినా దర్యాప్తు ముందుకు సాగదు. ఇకపోతే ప్రజ్వల్ రేవణ్ణ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఓ మాజీ ప్రధాని దేవగౌడ కుమారుడిగా, ఎంపిగా సాగించినా అత్యాచారకాండ అంతాఇంతా కాదు. దీనిపై చర్చించడం కూడా అవసరం. ఇలాంటి దగుల్బాజీల పాపం పండి జైలు శిక్ష పడింది. లేకపోతే మరింతగా విర్రవీగేవారు. ఎన్‌డిఎ కూటమి పార్టీ జెడిఎస్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక దాడి కేసులు నమోదైనప్పుడు కనీసమాత్రంగా కూడా నేతలు స్పందించలేదు. ప్రజల్వల్ తీర్పును స్వాగతించలేదు. న్యాయస్థానం శిక్ష విధించాక కూడా మోడీ నుంచి కాని, బిజెపి నుంచికాని ఎలాంటి స్పందన లేదంటే మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారికి మద్దతిచ్చినట్లుగా భావించాలి. ప్రజ్వల్‌పై ఒక కేసులోనే శిక్ష పడింది. మరిన్ని కేసులు విచారణలో ఉన్నాయి. వాటిలోనూ బాధితులకు న్యాయం జరిగేలా, నిందితునికి శిక్ష పడేలా అన్ని వ్యవస్థలూ పని చేయాలి. రాజకీయ పలుకుబడి, డబ్బు ఉన్న ప్రజ్వల్ పైకోర్టులను ఆశ్రయించే అవకాశం లేకపోలేదు. తప్పించుకోకుండా పోలీసులు, బాధితులు అప్రమత్తంగా ఉండాలి. ఇకపోతే కేసు వివరాల్లోకి వెళితే..ప్రజ్వల్ రేవణ్ణ నిజంగానే ఓ దుర్మార్గుడు. ఎందరో మహిళల మానాలను దోచుకున్న దుండగుడు. అతనికి జీవితఖైదు విధించడం సరైనదే. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరాలి. ఇకపోతే రేవణ్ణ కేసులు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారం జరిపిన కేసులో అభియోగాలు రుజువు కావడంతో మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ప్రజ్వల్‌ను దోషిగా నిర్ధారించిన కోర్టు, యావజ్జీవంతోపాటు 11.35 లక్షల రూపాయలు జరిమానా విధించి, దానిలో 11 లక్షలు బాధితురాలికి చెల్లించాలని కోర్టు ఆదేశించింది. మహిళలను కట్టుబానిసలుగా, వారిని సెక్స్ వర్కర్లుగా చూస్తున్న ప్రస్తుత సమయంలో న్యాయస్థానం వెలువరించిన ఈ తీర్పు మహిళలకు ఆశాకిరణం. రోజురోజుకు స్త్రీలపై అఘాయిత్యాల పరంపర కొనసాగుతున్న వేళ మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపిందనే చెప్పాలి. ప్రజ్వల్‌పై మూడు లైంగిక దాడి కేసులు, ఒక లైంగిక వేధింపుల కేసు నమోదుకాగా మొదటి కేసులోనే శిక్ష పడింది. మిగతా కేసులు విచారణలో ఉన్నాయి. మైసూర్ ఆర్‌కె నగర్‌కు చెందిన ఒక మహిళ తనపై ఫాంహౌస్‌లో ప్రజ్వల్ పలుమార్లు అత్యాచారం చేశాడని ఫిర్యాదు చేయడంతో తొలికేసు నమోదైంది. గత సార్వత్రిక ఎన్నికల్లో రెండవ తడవ హసన్ నియోజకవర్గం నుంచి ప్రజ్వల్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేశారు. పోలింగ్ ముగిశాక కేసు నమోదు కావడంతో జర్మనీకి పారిపోయాడు. ప్రత్యేక దర్యాప్తు బృందం అతన్ని స్వదేశానికి రప్పించి గతేడాది మే 31న అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి రిమాండ్ ఖైదీగా ప్రజ్వల్ జైలు ఊచలు లెక్కిస్తున్నాడు. కేసు దర్యాప్తు సమయంలో సిట్ కనుగొన్న విషయాలు విస్తుగొల్పేలా ఉన్నాయి. ప్రజ్వల్ రేవణ్ణ ప్రజాప్రతినిధిగా సమస్యలపై తన దగ్గరకొచ్చే మహిళలపై లైంగికదాడికి ఒడిగట్టాడు. బెదిరించో బలవంతంగానో లోబరుచుకునో లైంగిక దాడులకు బరితెగించాడు. అత్యాచారం చేసిన ప్రతిసారీ తన ఐ-ఫోన్‌లో ఆ దృశ్యాలను తానే రికార్డు చేసుకున్నాడు. అటువంటి రెండు వేలకు పైచిలుకు వీడియోల ను దర్యాప్తు సందర్భంగా ప్రజ్వల్ ఫోన్‌లో కనుగొన్నారు. అవి మార్ఫింగ్ వీడియోలుగా, రాజకీయ కుట్రగా ప్రజ్వల్ బుకాయించి, తప్పించుకోచూశాడు. అయితే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వీడియోలను విదేశాలకు పంపి, ఫోరెన్సిక్ పరీక్షలు చేయించి నిజమైనవేనని నిర్ధారించారు. కేవలం 14 మాసాల్లోనే కేసు ఛేదించడం వెనుక దర్యాప్తు అధికారుల కృషి, కోర్టులో వాదనల సందర్భంగా ప్రాసిక్యూషన్ కనబరిచిన చాకచక్యం అభినందించాల్సిందే. ఇవన్నీ కలిసి ప్రజ్వల్‌ను బోనులో దోషిగా నిలబెట్టాయి. అన్నింటికీ మించినది న్యాయం కోసం, దోషికి శిక్ష పడాలని బాధితురాలు కనబర్చిన పట్టుదల మహిళాలోకానికి స్ఫూర్తినిస్తుంది. ప్రజ్వల్ రేవణ్ణ సాదాసీదా యువకుడు కాదు. కర్ణాటక రాజకీయాలను శాసిస్తున్న కుటుంబానికి చెందిన మాజీ ఎంపి. ఆయన తాత దేవెగౌడ మాజీ ప్రధాని, పినతండ్రి కుమార స్వామి కేంద్ర మంత్రి, తండ్రి మాజీ రాష్ట్ర మంత్రి, ప్రస్తుత ఎంఎల్‌ఎ హెచ్‌డి రేవణ్ణ, తల్లి భవానీ గతంలో కార్పొరేటర్, సోదరుడు సూరజ్ ఎంఎల్‌ఎ. ఇంతమంది రాజకీయ కుటుంబంలో ఉన్న ప్రజల్వల్ తనకు తిరుగులేదని భావించాడు. అత్యాచార బాధితురాలిని అపహరించిన ప్రజ్వల్ తల్లి భవానీపైనా కేసు , ప్రజ్వల్ తండ్రి హెచ్‌డి రేవణ్ణపై కూడా లైంగిక వేధింపుల ఆరోపణల కేసు నమోదయ్యాయంటే బాధితులను ప్రజ్వల్ కుటుంబం తమ రాజకీయ పలుకుబడితో ఏ స్థాయిలో భయభ్రాంతులకు గురి చేసిందో తెలుస్తుంది. అయితే పాపం పండింది. ప్రజ్వలు ఎంతగా మొత్తుకున్నా సాక్ష్యాలు బలంగా ఉన్నాయి. అత్యాచారాలు చేసి పైశాచికానందం పొంది, వాటిని సెల్ ఫోన్లలో వీడియోలు తీసి మురిసి పోయిన ప్రజ్వల్ లాంటి వారికి జీవిత ఖైదు సరిపోదు. అలాగే ధర్మస్థలిపైనా నిజాయితీగా విచారణ జరగాలి. అప్పుడే ప్రజల్లో భరోసా వస్తుంది. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దని చాటుకోవడానికి ఇదో మంచి అవకాశం. రాజ్యాంగం పుస్తకాన్నిపట్టుకు తిరుగుతున్న రాహుల్ ఈ విషయంలో తమ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ధర్మస్థలి విషయంలోనూ నిగ్గు తేలేలా చేస్తే మంచిది.

# తెలంగాన జాతి పిత, ఉద్యమ కెరటం
# ఆచార్య జయశంకర్ సార్

(ఆగస్టు 6న జయశంకర్ సర్ జయంతి సందర్భంగా)



తెలంగాన ఉద్యమ నేతగా, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి నీళ్ల, నిధులు, ఉద్యోగాలు,నియామకాలలో తెలంగాన రాష్టం నష్ట పొయింది అంటూ పలు సమావేశాలలో తన గొంతుక ని వినిపించిన తెలంగాన ఉద్యమ మాష్టారు ఆచార్య కొత్తపల్లి జయశంకర్. వీరు 1934 వ సంవస్తరము ఆగస్ట్ 6 వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లా లోని ఆత్మకూర్ మండలం అక్కంపేట గ్రామంలో మహాలక్ష్మి,లక్ష్మికాంతా రావు దంపతులకి జన్మించాడు.తెలుగు,ఉర్దూ,ఆంగ్ల,హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం గల జయశంకర్ తెలంగాన ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రమ్మచారిగా జీవించారు.వీరు విశ్వ బ్రామ్మన కులం లో జన్మించారు. బెనారస్ యూనివర్శిటీ నుండి ఆర్థిక శాస్త్రం లో పట్ట పుచ్చుకున్న వీరు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పి.హెచ్.డి పూర్తి చేసారు.1975 నుండి 1979 వరకు సి.కే.యం కాలేజీ ప్రిన్సిపల్ గా పనిచేశారు.1979 నుండి 91 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టార్ గా,1991 నుండి 1994 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం ఉప కులపతి గా సేవలు అందించారు.పాటశాల దశ లోనే నాయకుడిగా ఎదిగిన వీరు ఇడ్లీ సాంబర్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేసారు. 1952 లో నాన్ ముల్కీ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించినారు.1954 లో విశాలాంధ్ర ప్రతిపాదనని ఎండగట్టిన ధీశాలి.1969 లో తెలంగాన తొలి దశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించినారు.తరవాత 1995 మలి దశ ఉద్యమం లో మార్గ నిర్దేశకుడిగా, వెన్నెముక గా నిలిచారు. తెలంగాణలోని ప్రతి పల్లె ఆయన మాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊధినది. ప్రతి పల్లె, పట్టణం తిరిగారు. ఊరూరా తెలంగాణ నినాదాన్ని విశ్వవ్యాప్తం చేశారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాల లో తెలంగాణ ఉద్యమ స్వరూపాన్ని వివరించారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ప్రజల ముందు ఉంచి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరించారు. “మా వనరులు మాకు ఉన్నాయి మా వనరులపై మాకు పూర్తి అధికారం కావాలి” అని నొక్కి వక్కాణించారు. యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలె, మా తెలంగాణ రాష్టం మాకు కావాలి అంటూ విన్నవించారు. తెలంగాణ లో అభివృద్ధి నత్త నడకన కొనసాగుతూ వుంది.నీళ్ల లో మన వాటా తేలిన తర్వాత జల వనరుల విశయం లో స్వేచ్ఛ వుంటూవుంది. స్వయం పాలనలో శ్వాసిస్థాం,ఇతరుల పాలన లో యాచిస్తూ వున్నాం.నిజాం నవాబు కాలంలో ఇక్కడ గొలుసు చెరువులే వుండేవి. కావాలని వానిని నాశనం చేసారు.తెలంగాన వస్తే ఈ చెరువులను పునరుద్దరించాలి అని పలు సమావేశాల్లో చెప్పినారు.2001 ఏప్రిల్ 27 న టి.ఆర్.యస్ పార్టీ ఏర్పాటు అయిన తర్వాత ఈ రాష్ట్ర ఏర్పాటుకు సరి అయిన నాయకుడిగా కే.సి.ఆర్ ను గుర్తించి పార్టీలకి అతీతంగా ముందుకు వెళ్ళాలని కోరిన వ్యక్తి జయశ%శీ%కర్ మాత్రమే. 2009 నవంబరు 29 న కే.సి.ఆర్ ఆమరణ దీక్ష,2009 డిసెంబర్ 4 న శ్రీకాంత చారి ఆత్మాహుతి, ఈ ప్రాంత ప్రజలను కలచి వేసింది.ఉద్యమం వైపు పరుగులు పెట్టించింధి.2009 డిసెంబరు 9 న అప్పటి హోం మంత్రి చిదంబరం ప్రత్యేక రాష్టం ఏర్పాటు కు ప్రకటన చేయడం తర్వాత ఆంద్రా వారి ఒత్తిడులకు తలొగ్గి 2009 డిసెంబరు 23 న శాసన సభ తీర్మాణం ద్వార రాష్ట్ర ప్రక్రియ ప్రారంభం చేస్తామని ప్రకటించారు.ఆ సమయం లో తెలంగాన లో ఆందోళనలు ప్రారంభం అయినాయి.ఈ విషయం లో జయశ%శీ%కర్ సర్ తీవ్ర స్థాయిలో మనస్తాపం చెంధినారు.పల్లె,పట్టణం ను ఉద్యమం వైపు మళ్లించి సామాజిక రాజీనామాలు,ఛలో అసంబ్లీ ఉద్యమ కార్యక్రమాలకు కేంద్ర బిందువు గా నిలిచారు.తెలంగాన మేధావులతో చర్చించి, కవులు, కళాకారులు, రచయితలు, ఉపాధ్యాయ ఉద్యోగులు, జర్నలిస్టులు,వివిధ పార్టీల ప్రతినిధులు,అన్ని కుల సంఘాలను ఏకం చేసి ఉద్యమాన్ని ముందుకి తీసుకు పోయారు.పుట్టుక నీది,చావు నీది,బ్రతుకు అంతా దేశానిధి అని చెప్పిన కాళోజీ మాటను నిజం చేసి బతుకు అంతా తెలంగాణాధి అని చెప్పినారు. మా తెలంగాన మాకు కావాలే, 50 యెల్లుగా ఇదె మా ఆకాంక్ష.ఇదే శ్వాస,స్వప్నం,ఇదే జీవితం అని చెప్పిన మడమ తిప్పని యోధులు వీరు.తెలంగాన రాష్టం రావాలి అప్పుడే నేను మరణిస్తా అని చెప్పిన త్యాగశీలి వీరు.అమరుల త్యాగాలు, బలిధానాలు, ఉద్యమ భావాలు గుర్తించి కేంద్ర ప్రభుత్వం 2014 మార్చి 4 న ఒక విడుదల చేసింది.జూన్ 2 ,2014 నుండి రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకోవాలని చెప్పడం జరిగింది. తర్వాత భారతదేశంలో 29వ రాష్టంగా తెలంగాణ రాష్టం ఆవిర్భవించింది తెలంగాణ తెలంగాణ రాష్ట్రానికి చూడకుండానే జయశంకర్ సార్ గొంతు క్యాన్సర్తో బాధపడుతూ 2011 జూన్ 21వ తేదీన కన్నుమూశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్ గారి సేవలను గుర్తించి ఆయన పేరు మీద జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు చేసింది .విద్యారంగంలో ప్రతి ఏటా జూన్ నెలలో జరిగే బడి పండుగకు జయశంకర్ బడిబాట నామకరణం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్య క్రమాలకు జయశంకర్ గారి పేరు పెట్టడం అభినందనీయం, ప్రశంసనీయం. వారి జన్మదినం ఆగస్టు ఆరవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా వారి జయంతి నిర్వహించు కోవడం మన భాధ్యత.వారి సేవలను స్మరించుకుందాం.వారి కాంస్య విగ్రహాలని అన్ని జిల్లాల్లో, మండలాలలో ఏర్పాటు చేయాలి. జోహార్లు జయశంకర్ సర్,జోహార్లు .ప్రతీ ఒక్కరు వారి జీవిత చరిత్ర చదివి స్ఫూర్తిని పొంధుధాం.వారి ఉద్యమం అందరికి స్ఫూర్తి.

# పత్రికలు సమాజానికి దర్పణం లాంటివి
## మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి
## 'విలీనం-విభజన' పుస్తకావిష్కరణలో వెంకయ్యనాయుడు

హైదరాబాద్,ఆగస్టు 5(నీలగిరి వార్త):

పత్రికలు సమాజానికి దర్పణం లాంటివని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'విలీనం-విభజన' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజంలోని అవినీతిని ప్రజలకు జర్నలిస్టులు వివరించాలి. నిజాన్ని తెలియజేసి తీర్పును ప్రజలకే వదిలేయాలి. మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి. గతంలో బూతులు మాట్లాడిన నేతలు ఎవరూ గెలవలేదు. అలాంటి వారిని నిలువరించాలని ఓ మహిళ నాతో అన్నారు. పోలింగ్‌బూత్‌ల ద్వారా బూతు నేతల నోరు మూయించాలని ఆమెకు చెప్పానని వెంకయ్యనాయుడు అన్నారు. భాష విషయంలో నాయకుల తీరు మారాలని వెంకయ్యనాయుడు సూచించారు. సీనియర్ సంపాదకులు ఐ.వెంకట్రావు రాసిన విలీనం-విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, పుస్తక రచయిత ఇనగంటి వెంకట్రావు, సీనియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, బండారు శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మీడియాతో మాట్లాడారు. విలీనం - విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకాన్ని నేటితరం యువత తప్పనిసరిగా చదవాలని సూచించారు. ఈ పుస్తకం చదివితే నాయకుల పరిపాలన, విజ్ఞానం, వారి గురించి అన్ని విషయాలు తెలుస్తాయని చెప్పుకొచ్చారు. పత్రికా సమాజానికి దర్పణం లాంటిదని... ఈ సమాజంలో ఏం జరుగుతుందో ప్రజలకు చెప్పాలని ఆకాంక్షించారు. మనం వ్యూస్ కోసం న్యూస్ చేయకూడదని.. దానికోసమే కాలమ్స్ ఉన్నాయని, రాసుకోవడానికి అందులో వాళ్ల అభిప్రాయాలు చెప్పొచ్చని పేర్కొన్నారు. భాష విషయంలో రాజకీయ నాయకులు చాలా హుందాగా ప్రవర్తించాలని సూచించారు. చాలా మంది జర్నలిస్టులు కొత్తగా యూట్యూబ్‌లో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని.. పాత్రికేయంలో భాష చాలా ముఖ్యమని ఉద్ఘాటించారు వెంకయ్యనాయుడు. తన జీవితంలో రెండు సార్లు కంటతడి పెట్టానని గుర్తుచేసుకున్నారు. ఒకటి తన అమ్మ గుర్తుకు వచ్చినప్పుడు... తాను తన అమ్మను చూడలేదని భావోద్వేగానికి గురయ్యారు. రెండోది పార్లమెంటరీ పార్టీ సమావేశానికి పిలిచి తనను ఉప రాష్ట్రపతిగా చేసినప్పుడు...తనకు రాజకీయాల్లో నుంచి వైదొలగడం ఇష్టం లేదని తెలిపారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు తాను బీజేపీ ఆఫీస్‌కు పోలేదని వెల్లడించారు. తాను ఉప రాష్ట్రపతిగా దిగిపోయిన నాటి నుంచి ఇప్పటి వరకు బీజేపీ ఆఫీస్ గుమ్మం తొక్కలేదని చెప్పుకొచ్చారు. ఉప రాష్ట్రపతిగా రిటైర్డ్ అయ్యాక యువత కోసం రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు
## తీర్మానాన్ని ఆమోదించిన రాజ్యసభ

న్యూఢిల్లీ,ఆగస్టు 5(నీలగిరి వార్త):

ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించేందుకు మార్గం సుగమం అయింది. మంగళవారం రాజ్యసభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఉదయం, ప్రతిపక్షాల తీవ్ర నినాదాల మధ్య కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తీర్మానాన్ని ఎగువ సభలో ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 13న రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద జారీ చేసిన మణిపూర్‌కు సంబంధించి ప్రకటన అమలులో కొనసాగింపు కింద అనే చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ ఆమోదించింది. ఇప్పటికే జూలై 30న, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్ బిరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత, ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. దాదాపు రెండు నెలలుగా రాష్ట్రాన్ని పీడిస్తున్న హింస, రాజకీయ అస్థిరత మధ్య సింగ్ రాజీనామా చేశారు. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద అమలులోకి వచ్చే ఈ నిర్ణయం ప్రకారం.. రాష్ట్రపతి పాలన పొడగించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన భారత గెజిట్‌లో ప్రచురించబడిన ఈ ప్రకటన, మణిపూర్ శాసనసభ అధికారాలను పార్లమెంటుకు బదిలీ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని సమర్థవంతంగా నిలిపి వేస్తుందని పేర్కొంది. ఈ ఉత్తర్వు ప్రకారం, గవర్నర్ అధికారాలను ఇప్పుడు రాష్ట్రపతి ఉపయోగిస్తారు. రాష్ట్ర శాసనసభ అధికారాన్ని పార్లమెంటు- స్వీకరిస్తుంది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయలేనప్పుడు సాధారణంగా రాష్ట్రపతి పాలన విధిస్తారు. రాష్ట్రపతి పాలన విధించడం పార్లమెంటరీ ఆమోదానికి లోబడి ఆరు నెలల వరకు ఉంటుంది. ఈ కాలంలో, కేంద్ర ప్రభుత్వం పాలనను పర్యవేక్షిస్తుంది. కొత్త అసెంబ్లీని ఎన్నుకోవడానికి కొత్తగా ఎన్నికలు జరగవచ్చు. మణిపూర్‌లో జరిగిన అశాంతిలో ప్రధానంగా మెజారిటీ- మెయిటీ- కమ్యూనిటీ-, మైనారిటీ- కుకి-జోమి తెగల మధ్య ఘర్షణలు జరిగాయి. ఆర్థిక ప్రయోజనాలు, ఉద్యోగ కోటాలు ఇంకా భూమి హక్కులకు సంబంధించిన వివాదాలపై ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ హింస వందలాది మంది మరణానికి దారితీసింది. సుమారు 60,000 మంది నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో అక్కడ శాంతిభద్రతలను కాపాడేందుకు కేంద్రం రాష్ట్రపతి పాలనకు మొగ్గుచూపింది.

## పాత్రికేయుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి

## ఏ.పీ.యు.డబ్ల్యూ.జె.

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

పత్రిక పాత్రికేయుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాల్సిందిగా డిమాండ్ చేస్తూ మంగళవారం చోడవరంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే చోడవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దాడి వెంకట ముత్యాలు నాయుడు మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే సెంట్రల్ కమిటీ ఆదేశాల మేరకు కోర్కెలు ఘనంగా పాటిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇదే వృత్తిపై జీవనం సాగిస్తున్న పాత్రికేయులందరకు గృహ సదుపాయాలు కల్పించాల్సిందిగా కోరారు. స్థానిక కొత్తూరు జంక్షన్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం డిప్యూటీ తహసిల్దార్ వెంకట సాయి కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు వేపాడ జోజి, కోవెల శ్రీనివాసరావు, ప్రగడ శ్రీనివాసరావు, నైదాన రాజగోపాల్, పివి సత్యనారాయణమూర్తి, పి. శ్రీనివాసరావు, ఎస్వి రఘు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.




## ట్రూ అప్ - ఇంధన సర్దుబాటు చార్జీలను తక్షణమే రద్దు చేయాలి

### అదానీ స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణం ఆపాలి

### ఇప్పటికే బిగించిన వాటిని తొలగించాలి!!!

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

స్మార్ట్ మీటర్లు ఏర్పాటుకు వ్యతిరేకంగా అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఎఐఎఫ్టియు న్యూ) నవ యవ సమాఖ్య (ఎన్.వై.ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం చోడవరం విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా చేసి ఏ.ఈకు వినతిపత్రం అందజేసినట్లు సమాఖ్య రాష్ట్ర నాయకులు ఎన్. భాస్కర్ తెలిపారు. ఈ మేరకు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు, కేంద్ర ప్రభుత్వ ఆదేశిత విధానాల్లో భాగంగా విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలను వేగవంతం చేస్తున్నదని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని, స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే పగలగొట్టండి" అని పిలుపిచ్చిన కూటమి నాయకులు నేడు అధికారంలోకి వచ్చాక ఊసరవెల్లి రంగులు మార్చినట్టు మాట మార్చి, గత ప్రభుత్వ విధానాల్నే అమలు చేస్తున్నాయన్నారు. ట్రూఅప్, ఇంధన సర్దుబాటు పేరుతో గతంలో వాడిన విద్యుత్ కు ఇప్పుడు చార్జీల భారాలను వేస్తున్నదని, కరెంట్ చార్జీలు పెంచడం, స్మార్ట్ మీటర్లు బిగించడం, విద్యుత్ వినియోగదారులు అందరికీ వర్తక, వాణిజ్య, పరిశ్రమ, వ్యవసాయం, చిన్న, మధ్య తరహా, గృహస్తులు అందరికీ ప్రమాదకరమైన చర్య అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కన్వీనర్ ఓ.లక్ష్మీ కుమారి, కసిరెడ్డి గౌరీ శంకర్ మాస్టారు, ఏడువాక రాజు, షేక్ రహీం, కొండబాబు, యు. కన్నయ్యమ్మ రైతులు, కార్మికులు పాల్గొన్నారు.




## తల్లి పాలు బిడ్డ హక్కు-తొలి టీకా, జీవితానికి కవచం

### -ఆరోగ్యభవితకు బలమైన పునాది'!-ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**అల్లూరి జిల్లా పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

తల్లి పాలు బిడ్డ హక్కు-తొలి టీకా, జీవితానికి కవచం ఆరోగ్యభవితకు బలమైన పునాదని పాడేరు సెక్టర్ సూపర్వైజర్ కె ప్రమీల అన్నారు. ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా పాడేరు మండలం ఎం కె వీధి గ్రామంలో పాడేరు సెక్టర్ అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లి పాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కే ప్రమీల మాట్లాడుతూ తల్లిపాలకు మద్దతునిచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకే కాదు, తల్లికి కూడా శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా రక్షణ లభిస్తుందన్నారు. బిడ్డ ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లి పాలు తప్పనిసరి అని అన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు తప్పనిసరిగా తాగించాలని, తల్లి ముర్రు పాలు బిడ్డకు మొదటి సహజ టీకా అని తెలిపారు. ఇందులో ఉండే ప్రోటీన్లు, ఫ్యాటీ యాసిడ్స్, లాక్టోజ్, విటమిన్లు, ఇమ్యూనోగ్లోబ్యులిన్స్ బిడ్డ సంపూర్ణ ఎదుగుదలకు, రోగనిరోధక వవస్థ బలవడటానికి తోడ్పడతాయన్నారు. వ్యాధుల నుండి రక్షణ కలిగిస్తాయన్నారు. బిడ్డతో పాటు తల్లి కూడా ఆరోగ్యవంతంగా ఉంటుందని బిడ్డకు, తల్లికి అనుబంధం బలపడి బిడ్డ మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పడునని తెలియజేశారు. బిడ్డకు పాలు పట్టే విధానం, జాగ్రత్తలు, చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. తల్లిపాల ప్రత్యామ్నాయ ప్రచార మాధ్యమాలకు ఆకర్షితులు కావద్దని ఇవి పిల్లల పోషకాహార నియమాలను ప్రభావితం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, బాలింతలు గర్భిణీలు పాల్గొన్నారు.



## స్మార్ట్ మీటర్లువద్దు ప్రస్తుతం మీటర్లుముద్దు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ప్రజా సంఘాల వేదిక పిలుపు మేరకు ఏపీ ఈపిడిసిఎల్ విద్యుత్ శాఖ కొవ్వూరు కార్యాలయం వద్ద ప్రగతిశీల మహిళా సంఘం ( పిఓడబ్ల్యూ ) భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు ) ఆధ్వర్యంలో అదానీ స్మార్ట్ మీటర్స్ బిగించ వద్దు, ట్రూ ఆఫ్ చార్జెస్ తగ్గించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం విద్యుత్ కార్యాలయం లో ఏఈ కి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి ఈమని మల్లిక మాట్లాడుతూ వినియోగదారుల మీద భారీ బిల్లులు వేస్తూ విద్యుత్ ప్రజల్ని నిలువు దోపిడీ చేస్తున్నారు అని అన్నారు. అధిక విద్యుత్ బిల్లులు వచ్చే స్మార్ట్ మీటర్స్ రద్దు చేయాలని, ట్రూఆఫ్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే మరో బషీర్ బాగ్ లాంటి ఉద్యమం ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ నాయకులు మల్లిక,భవానీ,సత్య, సాయి ఐ ఎఫ్ టి యు నాయకులు హరీష్, సుబ్బారావు, రాజు పాల్గొన్నారు



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన చేసిన ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు గ్రామలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారంఆకస్మిక తనిఖీ చేసినకొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు ఈ సందర్భంగా ఆయన హాస్పిటల్ ను పర్యవేక్షించి కొన్ని పరికరాలను వస్తువులను వెంటనే మార్చాలని అధికారులను ఆదేశించారు, హాస్పిటల్ లో చుట్టుప్రక్కల పరిసరాలను శు భ్రపరిచి చెత్తాచెదారాలను వెంటనే తొలగించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు, ఈ సందర్భంగా హాస్పిటల్ లో ఉన్న పేషంట్ ల వార్డుల్లో మరుగుదొడ్లు సవ్యంగా లేకపోవడంతో వెంటనే వాటిని కూడా బాగు చేయించాలని తెలియజేశారు, హాస్పటల్ భవనము వర్షానికి నీరు చెమ్మ రావడం వల్ల హాస్పిటల్ గదులు వర్షం వచ్చినప్పుడు పైనుంచి నీరు పడుతుందని వైద్యులు ఎమ్మెల్యే దృష్టికి తెలియజేయగా వెంటనే లాబ్ పైభాగాన వాటర్ లీక్ అవకుండా మరమ్మతులు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంసీ చైర్మన్ ఆళ్ళ హరిబాబు, తాళ్లూరి శ్రీనివాస్,డాక్టర్ ఈ తనజ, డాక్టర్ టి. మనోజ్, సీనియర్ అసిస్టెంట్ జయంత్, ఎమ్మార్వో మేరికం, ఈఓ మహమ్మద్ అలీ, ఎంపీహెస్ డివి రమణమూర్తి,ఎంపీహెమ్ ప్రభావతి, పిహెచ్ఎన్ ఎస్.కె జమీల, గ్రామస్తులు నాగేశ్వరరావు, వెంకట్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## చీటింగ్ కేసులో పరారీలో ఉన్న ముద్దాయి అరెస్ట్

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం పోలీస్ స్టేషన్ లో నమోదైన ఓ చీటింగ్ కేసులో ముద్దాయిగత 13 సంవత్సరముల నుండి పరారీలో ఉన్నాడు. పరారీలో ఉన్న ముద్దాయి ఎలమంచిలి మండలం లైన్ కొత్తూరు గ్రామానికి చెందిన నౌడు ప్రసాద్ ఆలియాస్ లౌడ్ ప్రసాద్ ను వెంకన్నపాలెం జంక్షన్ లో సోమవారం సాయంత్రం పోలీసులు మాట వేసి పట్టుకున్నట్లు తెలిపారు. స్టేషన్ సీఐ ఆదేశాలు మేరకు పరారీలో ఉన్న ముద్దాయి కేసు వివరాలను పోలీసులు మీడియాకు తెలిపారు. ముద్దాయిని పట్టుకున్న వారిలో స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర కుమార్, కానిస్టేబుల్ అప్పలరాజులు ఉన్నారు. ముద్దాయి ప్రసాద్ అరెస్టు చేసి రిమాండ్ కి తరలించామన్నారు.



## తల్లిపాలు చిన్నారులకు అమృతం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు బిడ్డ జన్మించిన అరగంటలోపు తల్లి మురిపాలు ఇవ్వడం వల్ల ఆరోగ్యం వారి మధ్య ప్రేమ అనుబంధం పెరుగుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ కే నాగలక్ష్మి అన్నారు కొవ్వూరు అర్బన్ పరిధిలో గల 10,11, 12 వార్డ్స్, చాగల్లు లో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు ఈ సిడిపిఓ కే నాగలక్ష్మి విజయలక్ష్మి సూపర్వైజర్ ఉదయభాను ఆధ్వర్యంలో అంగన్వాడి సిబ్బంది గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు సిడిపిఓ కే నాగలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాలు అమృతం లాంటివని బిడ్డ పుట్టిన అరగంటగంటలోతల్లి పిల్లకు పాలు అందించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని తెలియజేశారు. కార్యక్రమానికి గర్భవతులు బాలింతలు అంగన్వాడీ టీచర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రు పాలు పట్టించాలి:

## సూపర్వైజర్ నజీమా బేగం మహమ్మద్

**మిర్యాలగూడ/నీలగిరి వార్త/ ఆగస్టు 5**

తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోగల గాంధీనగర్ సెక్టార్ నందు గల శాబునగర్ అంగన్వాడి సెంటర్ లో సీడీపిఓ రేఖల మమతా ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సూపర్వైజర్ నజీమా బేగం. మహమ్మద్ ప్రసవించిన తర్వాత వచ్చే ముర్రుపాలను బిడ్డకు గంటలోపు పట్టించాలని ఆ యొక్క ముర్రు పాలలో కొలెస్ట్రాల్ ఉంటుందని ఆ యొక్క పాలు త్రాగించడం వలన ఆ యొక్క బిడ్డకు రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని ఆ యొక్క పాలు బిడ్డకు మొదటి టీకా తో సమానం అని అలాగే బిడ్డకు ఆరు నెలలు వచ్చేంతవరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఎటువంటి ద్రవ పదార్థాలు ఇవ్వకూడదని తెలియచేసారు. గృహ సందర్శనలోఆరునెలలు నిండిన తర్వాత బిడ్డకు తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని వివరించారు. ఆపై పిల్లలకు హైజినిక్ గురించి వివరిస్తూ హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శివ లీల, మాధవి లత, షాహిదా పిల్లలు తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు



## జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల న్యాయపరమైన సమస్యలనుపరిష్కరించడంలో అధికారులు చొరవ తీసుకోవాలని కొవ్వూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్ల నాయుడు బాబు అన్నారు. ఆగస్టు 5న జర్నలిస్టుల కోరికల దినోత్సవం పురస్కరించుకొని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొవ్వూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నందు ఆర్డీవో రాణి సుష్మత కు కొవ్వూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్ల నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న జర్నలిస్టులకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. రోజు రోజుకి జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని జర్నలిస్టులకు రక్షణ కరువైందన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టులకు మూడు సెంట్ల భూమిలో ఇల్లు కట్టిస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారని అది త్వరితగతన పూర్తి చేయాలని కోరారు. అక్రిడేషన్ కార్డులు మంజూరులో నిబంధనలను తొలగించి రాష్ట్రంలో పనిచేసే ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కట్ట దేవదాసు, జి సత్యనారాయణ, ప్రసాద్, జి ఎర్రన్న, సందీప్, కె చరణ్, భాను, అవినాష్, పాల్గొన్నారు



## గొర్రెల మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి.

### చనిపోయిన గొర్రెకు ఒక్కంటికి 15 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి.

### జి.ఎం.పి.ఎస్. జిల్లాప్రధాన కార్యదర్శి ఉప్పుల రమేష్ డిమాండ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 05**

మునగాల:సూర్యాపేట పరిధిలోని విజయరాఘవపురం గ్రామ పరిధిలోని అంతుచిక్కని వ్యాధితో ఒకే రోజు 150 గొర్రెలు చనిపోయాయని, గొర్రెల మరణాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి చనిపోయిన గొర్రె కు ఒక్కంటికి 15 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎం వి ఎన్ భవన్ లో జరిగిన తెలంగాణ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలం హనుమాన్ పల్లి కి చెందిన లింగప్ప, శివకుమార్ అనే గొర్రెల పెంపకం దారులు గత రెండు నెల క్రితం 20 లక్షల రూపాయలు పెట్టి 150 గొర్రెలను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అదే ప్రాంతానికి చెందిన ఇతరులతో కలిసి 1000 గొర్లతో వాటి మేత కోసం సూర్యాపేట జిల్లాలోని మునగాల మండలం విజయరాఘువాపురం, రామసముద్రం గ్రామాలకు వలస రావడం జరిగిందన్నారు. అకస్మాత్తుగా సోమవారం సాయంత్రం గొర్రెలు అంతుచిక్కని వ్యాధితో మరణించాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులు మృతి చెందిన గొర్రెలను పరిశీలించి చనిపోయిన కారణాలు తెలియజేయాలన్నారు. ప్రభుత్వం తక్షణమే ఎక్స్గ్రేసియా చెల్లించి గొర్రెల కాపరులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జి ఎం పి ఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు వీరబోయిన రవి, జిల్లా ఉపాధ్యక్షులు కంచు గట్ల శ్రీనివాస్, గుండాల లింగయ్య, జిల్లా సహాయ కార్యదర్శి వజ్జా వినయ్, రాజుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రు పాలు పట్టించాలి:

## సూపర్వైజర్ నజీమా బేగం మహమ్మద్

మిర్యాలగూడ/నీలగిరి వార్త/ ఆగస్టు 5

తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోగల గాంధీనగర్ సెక్టార్ నందు గల శాబునగర్ అంగన్వాడి సెంటర్ లో సీడీపిఓ రేఖల మమతా ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సూపర్వైజర్ నజీమా బేగం. మహమ్మద్ ప్రసవించిన తర్వాత వచ్చే ముర్రుపాలను బిడ్డకు గంటలోపు పట్టించాలని ఆ యొక్క ముర్రు పాలలో కొలెస్ట్రాల్ ఉంటుందని ఆ యొక్క పాలు త్రాగించడం వలన ఆ యొక్క బిడ్డకు రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని ఆ యొక్క పాలు బిడ్డకు మొదటి టీకా తో సమానం అని అలాగే బిడ్డకు ఆరు నెలలు వచ్చేంతవరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఎటువంటి ద్రవ పదార్థాలు ఇవ్వకూడదని తెలియచేసారు. గృహ సందర్శనలోఆరునెలలు నిండిన తర్వాత బిడ్డకు తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని వివరించారు. ఆపై పిల్లలకు హైజినిక్ గురించి వివరిస్తూ హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శివ లీల, మాధవి లత, షాహిదా పిల్లలు తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు




# వాసవి క్లబ్ లు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలను అందిస్తున్నాయి

## వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్104 ఎ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి

## సూదాకర్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా 104 మంది గర్భిణి మహిళకు శ్రీమంతం వేడుకలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

వాసవి క్లబ్ లు ఆర్యవైశ్యుల ఆద్వర్యంలో నడుస్తున్నప్పటికి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలను అందిస్తున్నాయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్104 ఎ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి అన్నారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ రీజన్ ఫిఫ్త్ జోన్ వన్ సుధా కర్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఫ్రెండ్ షిప్ డే మరియు పాస్ట్ ప్రెసిడెంట్ ఫెసిలిటేషన్ కార్యక్రమం వాసవి వారి శ్రీమంతం వేడుక చూద్దాం రారండి 104 మంది గర్భిణీ మహిళలకు విశిష్ట శ్రీమంతం వేడుకలు అంగరంగ వైభవంగా బాలాజి గార్డెన్స్ నందు నిర్వహించారు. డిస్టిక్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డిస్టిక్ 104 ఏ ను ఇంటర్నేషనల్ లో రెండవ స్థానంలో నిలిపినటువంటి క్యాబినెట్ సెక్రటరీ ట్రెజరర్ పిఎస్టి లు, ఐపిసి,ఐఇసి లకు ధన్యవాదాలు తెలిపారు. 104 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ,వాసవి క్లబ్ ద్వారా అన్ని కులాలు మరియు అన్ని మతాలకు చెందిన మహిళలకు శ్రీమంతాలు చేయడం చాలా సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం మహిళలకు ఆమె ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. వాసవి క్లబ్ కమ్యూనిటీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేస్తుందని, మహిళలకు ఆర్థిక సహాయం కూడా చేస్తుందని అమె సందర్భంగా తెలియజేశారు... ఆగస్టు 8వ తేదీన శుక్రవారం సారే చీర కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణి మహిళలకు ఆడపిల్ల జన్మిస్తే వెయ్యి రూపాయలు బహుమతిగా అందజేస్తామని బెలిదె శ్రీనివాస్ ప్రకటించారు. ఈ కార్యక్రమం లో ఐఇసిలు సింగిరికొండ రవీందర్, తోట శ్యామ్, రాచర్ల కమలాకర్, క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, వెంపటి శబరినాథ్ క్యాబినెట్ ట్రెజరర్, చల్లా లక్ష్మయ్య జోన్1 చైర్మన్, మిరియాల సుధాకర్ రిజియన్ చైర్మన్, సుధాకర్ విజన్ క్లబ్ ప్రెసిడెంట్ దాచేపల్లి సంధ్య , వంగవేటి సుజాత సెక్రటరీ, బూర్ల జ్యోతి ట్రెజరర్ , మరియు పలువురు ఐపిసిలు , సిడిపివొ సుబ్బలక్ష్మి , సూపర్ వైజర్ లు, అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ మహిళలకు గాజులు పూలు పండ్లు స్వీట్ ప్యాకెట్, పసుపు కుంకుమ, చీర జాకెట్ ముక్కలు అందజేశారు... గర్భిణీ మహిళలకు వాసవి క్లబ్ సభ్యులు బొట్టుపెట్టి గాజులు తొడిగారు, పూలు పండ్లు అందజేశారు.




# పిడిఎఫ్ బియ్యం పట్టివేత

దేవరకొండ నీలగిరి వార్త

అక్రమంగా తరలిస్తున్న పిడిఎఫ్ బియ్యాన్ని మంగళవారం కొండమల్లేపల్లి పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. గంటలకు నమ్మదగిన సమాచారం తో మాల్ గ్రామము యాచారం మండలం కి చెందిన జర్పుల వెంకటేష్ అనే వ్యక్తిని పెద్దవూర మండలానికి చెందిన గ్రామాలలో పిడిఎస్ బియ్యంని అక్రమంగా కొనుగోలు చేసి తరలిస్తుండగా బండి నెంబర్ టిఎస్ 07%ఎశ% 6953లో మల్లేపల్లి నందు సుమారు ఐదు క్వింటాలు బియ్యాన్ని మంగళవారం పట్టుకోవడం జరిగిందని కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ తెలిపారు.అక్రమంగా బియ్యం తరలిస్తున్న వ్యక్తి పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైఅజ్మీర రమేష్ తెలిపారు.



# పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలి....

## కమిషనర్ హన్మంతరెడ్డి, అమృత మిత్ర ఉమెన్ ఫర్ ట్రీస్" ఆధ్వర్యంలో వనమహోత్సవం.

నీలగిరి వార్త, సూర్యాపేట:-

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందని మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి అన్నారు. అమృత మిత్ర ఉమెన్ ఫర్ ట్రీస్ ఆధ్వర్యంలో వంద రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక పుల్లారెడ్డి చెరువు వద్ద నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ హన్మంతరెడ్డి మాట్లాడుతూ పట్టణాల్లో పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అన్నారు. మొక్కలు మన భవిష్యత్ పుట్రలకు ఆస్తి అని చెప్పారు. ప్రతి ఇంటి ఎదుట, ప్రతి విభాగంలో కనీసం ఒక్క మొక్కను నాటి సంరక్షించాలన్నారు. అదేవిధంగా ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని రక్షించడం మన బాధ్యత అన్నారు. వర్షాభావం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు చెట్ల కొరత ప్రధాన కారణం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క చెట్టును నాటి, దానిని పెంచే బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మొక్కలు నాటితే భవిష్యత్తు ప్రాణవాయువుతో నిండి ఉంటుందనే సందేశంతో కార్యక్రమం సాగింది.అనంతరం ఆయన మహిళలతో కలిసి మొక్కలు నాటారు.మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణకు ప్రత్యేక పథకాలను అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,టీఎంసీ శ్వేత ,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ ,వసుంధర ,వసీమ్ ,గోనె విజయ, అమృత మిత్ర ఉమెన్ ఫర్ ట్రీస్ సభ్యులతో పాటు, మహిళా సంఘాలు, విద్యార్థినులు, పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.




# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పేషెంట్ల సంఖ్య పెంచాలి

## టీచర్ గా మారిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

చండూరు (మర్రిగూడ) నీలగిరి వార్తా ప్రతినిధి ఆగస్టు5:

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఇన్ పేషెంట్లు, అవుట్ పేషెంట్ల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.అలాగే ప్రభుత్వ వైద్యశాలల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని చెప్పారు.మంగళవారం ఆమె నల్గొండ జిల్లా మర్రిగూడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డయాలసిస్ యూనిట్ ను ఇతర విభాగాలను సందర్శించి ఆస్పత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం డాక్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఆస్పత్రిలో ఉన్న మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓపి ,ఐపి రిజిస్టర్ లను ,ఏఎన్ సి రిజిస్టర్ లు తనిఖీ చేశారు .ఎక్స్ రే ప్లాంట్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. కాగా ఎక్రే ప్లాంట్ యూనిట్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ నిధులనుండి నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఐపి, ఇన్ పేషెంట్ల సంఖ్య అవుట్ పేషంట్ల సంఖ్యను పెంచాలని, అదేవిధంగా సాధారణ ప్రసవాలు సైతం పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు.టీచర్ గా మారిన జిల్లా కలెక్టర్ అనంతరం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానం చెప్పమన్నారు. ఇష్టంతో చదివితేనే ఉన్నత స్థాయికి ఎదిగవచ్చని, గురువులు తల్లిదండ్రుల పేరు నిలబెట్టవచ్చని విద్యార్థులకు చెప్పారు. అనంతరం పాఠశాల పారిశుద్ధ్యం, విద్య, భోజనం, వసతి సౌకర్యాలను పరి శీలించారు . విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, అంతే కాకుండా నాణ్యమైన భోజనంతో పాటు ,గునాత్మక విద్యను అందించాలని ఆదేశించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మాతృనాయక్, తహసిల్దార్, ఇతర అధికారులు ,ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు తదితరులు ఉన్నారు.



# రైతులకు పారదర్శకంగా సబ్సిడీలను ఇలా చూడాలి

## లోక్‌సభలో గళమెత్తిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ జిల్లాలో రైతుల భూ రికార్డులను డిజిటలైజేషన్ చేసి, బ్లాక్‌చెయిన్ ఆధారంగా రూపొందించాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య గారు పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావించారు. దీనివల్ల రైతులు మోసపోకుండా, సబ్సిడీలు నేరుగా అర్హులైన వారికి అందుతాయని ఎంపీ డా.కడియం కావ్య వివరించారు.ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య తెలంగాణలో ఏవైనా పైలట్ ప్రాజెక్టులు ఉన్నాయా? బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని ఎప్పుడు అమలు చేస్తారు? ౧ అనే ప్రశ్నలను కేంద్రాన్ని అడిగారు.ఈ ప్రశ్నకు కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ గారు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మాడర్నైజేషన్ ప్రోగ్రాం (%ణ×ూ=వీూ%) ప్రస్తుతం అమలులో ఉందని తెలిపారు. అయితే, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా లేదు కనుక దానిని ఎప్పుడు అమలు చేస్తారో ప్రస్తుతం చెప్పలేమని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ అమలుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలియజేసారు. ఈ విధానతో భూ రికార్డులను ఎవరూ నకిలీ చేయలేరని, ఎటువంటి మోసాలు లేకుండా రైతులకు సబ్సిడీలు నేరుగా అందుతాయని, రైతులకు అందించే ప్రభుత్వ పథకాలు సజావుగా అమలవుతాయని స్పష్టం చేశారు.రైతులకు ఉపయోగపడే ఈ ఆధునిక టెక్నాలజీ అమలుపై కేంద్ర ప్రభుత్వం మరింత దృష్టి పెట్టాలని ఎంపీ డా. కడియం కావ్య గారు ఈ సందర్భంగా కోరారు.

# ఢిల్లీలో ఈటెల రాజేందర్ ని కలిసిన గిరిజన సంఘాల నాయకులు

## బంజారా భాష గుర్తింపుకై పార్లమెంటులో చర్చిస్తా

## ప్రధానమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ

దేవరకొండ నీలగిరి వార్త

గిరిజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఢిల్లీలో వివిధ పార్టీ నాయకులను కలిసి బంజారా భాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చే విధంగా కృషి చేయాలని పార్లమెంటులో మాట్లాడాలని వివిధ నాయకులను కోరడం జరిగింది. అందులో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహాన్ . బంజారా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్పతి నాయక్. బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివా నాయక్ . గిరిజన సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ పవర్. బిజీయా బిజీబిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ నాయక్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కచ్చితంగా బంజారా భాషను గుర్తించి గుర్తించాల్సిందేనని సుమారు 17 రాష్ట్రాల్లో మాట్లాడే ఏకైక భాష బంజారా భాషా అని.. అటువంటి భాషను గుర్తించకపోవడం చాలా బాధాకరమని కచ్చితంగా పార్లమెంట్ సాక్షిగా బంజారా సమాజం యొక్క భాషా అంతరించిపోకుండా గలమెత్తి గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అందుకుగాను గిరిజన సంఘాల నాయకులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది రాబోయే కాలంలో కేంద్ర మంత్రులను అలాగే ప్రధానమంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్లాలని కోరడం జరిగింది. ఇంకా ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ మాణిక్యం ఠాకూర్ ని అలాగే అనేకమంది నాయకులను కలిసి గిరిజన సంఘాలు వారి యొక్క వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది



# "చనిపోయిన150 గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించిన పశువర్ధకశాఖ అధికారి శ్రీనివాసరావు"

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 05

మునగాలబీ మండల పరిధిలోనిమొద్దులచెరువు స్టేజి వద్దచనిపోయిన గొర్రెల కు మంగళవారం జిల్లాపశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక రేపాల, మునగాల, పశువు వైద్య డాక్టర్ సహకారం తో పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సై బి ప్రవీణ్ కుమార్, జిల్లా గొర్రెల,మేకల పెంపకదారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పుల రమేష్, మాజీ జిల్లా అధ్యక్షుడు వీరబోయిన వెంకన్న, రైతులు గోపాల మిత్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లాలో పైలట్ గ్రామాలైన హసన్ పర్తి మండలం పెంబర్తి, ఎల్కతుర్తి మండలం వీర నారాయణపూర్ లో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి గురించి కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఇల్లు మొదలు పెట్టని, బేస్మెంట్ వరకు వచ్చి ఆగిన ఇండ్ల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పైలెట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మొదలుపెట్టి ఆరు నెలలు అవుతుందని, ఇంకా ఇండ్ల నిర్మాణ పనులు నెమ్మదిగా సాగడం సరైంది కాదన్నారు. నిర్మాణ పనులు వేగంగా సాగాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం రూ. 5 లక్షల ను మంజూరు చేస్తుందని, వివిధ దశలకు ప్రభుత్వం అందిస్తున్నందున లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. బేస్మెంట్ వరకు వచ్చిన ఇండ్ల నిర్మాణ%శ్రీ% పనులు మరింత ముందుకు సాగాలని, లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు అలాగే నిలిపివేస్తే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు ముందుకు సాగకపోతే వాటిని క్యాన్సిల్ చేసి తదుపరి జాబితాలోని అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామన్నారు. లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ నాయక్, ఎల్కతుర్తి తహసీల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీవో రవి, ఇతర అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



# ప్రజా సంఘాల ప్రవేశాన్ని నిషేధించిన ప్రభుత్వ ఉత్తర్వులను దగ్ధం చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు.

## ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం

## ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు తప్పవు

## ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజశేఖర్

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు, ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజశేఖర్ అన్నారు.మంగళవారం తలారి సింగి పాఠశాల ఆవరణంలో ప్రభుత్వం ఇచ్చినటువంటి ఉత్తర్వులను ఏఐఎస్ఎఫ్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, "విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం, విద్యా రంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని. ఈ పద్ధతిలో విద్యార్థి, ప్రజా సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అనిఅన్నారు. ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలన్నీ కూటమి ప్రభుత్వ నాయకులవేనని శ్రీ చైతన్య,నారాయణ,భాష్యం ఈ పాఠశాలల ఫీజుల దోపిడీని పుస్తకాలను అధిక ధరలు అమ్మకోవడానికీ, విద్యను వ్యాపారం చేసుకోవడానికి వారు మేలుకోసమే ఉత్తర్వులని అన్నారు.విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, హక్కులు, బాధ్యతలను విద్యార్థి సంఘాలు తెలియచేస్తాయని అన్నారు. ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తున్నామన్నారు. తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు చెప్పడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ నిర్ణయం ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఇది విద్యార్థుల అభివృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. "ప్రజా సంఘాలను అణచివేయడమే లక్ష్యంగా ఉన్న ఈ ఉత్తర్వులు ఆమోదయోగ్యమయ్యే ప్రకారం లేవని, అన్ని ప్రజాస్వామ్యవాద శక్తులు ఈ దుర్ణీతికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వి. కృష్ణ. నాయకులు తనీష్ విద్యార్థులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి.

## తహశీల్దార్, ఎంపిడిఓ లకు వినతి

ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి

జర్నలిస్టుల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని మండల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు కోరారు. జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆదేశాల మేరకు మంగళవారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కె.శంకర్ రావు, ఎంపిడివో వి.సూర్యనారాయణమూర్తిలకు మండల ప్రెస్ క్లబ్ సభ్యులు మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. అక్రిడేషన్ కోసం అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇళ్ల స్థలాలు, కర్ణాటక ప్రభుత్వం ల పెన్షన్ ఇవ్వాలని, జర్నలిస్టులపై దాడుల నివారణకు జర్నలిస్టుల పరిరక్షణ కమిటీని నియమించాలని, కార్మిక బీమా వర్తింపజేయాలని, జర్నలిస్టు కమిటీలను, మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ సభ్యులు, వెంకటరమణ, కే మోహన్, ఎస్.సురేష్, బి.శ్రీనివాసరావు, పి.భాస్కరరావు, ఆర్.నాగభూషణ్, పి.పులిరాజు, కె.అనిల్ కుమార్, కె.రాంబాబు పాల్గొన్నారు.



# ఆట పాటలతో కూడిన విద్య భవిత కేంద్రంలో దొరుకుతుంది : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, ఆగస్టు 5:

: దివ్యాంగులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం భవిత కేంద్రాలను ఏర్పాటు చేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం చండూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి భవిత కేంద్రాన్ని ప్రారంభించారు. మానసిక శారీరక ఎదుగుదల లేని విద్యార్థుల బాగోగులు చదువు పై ఆరా తీస్తూ ఆప్యాయత పలకరింపుతో విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఆ తర్వాత నాంపల్లి మండలం నర్సింహుల గూడెం గ్రామంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి 33/11 సబ్ స్టేషన్ ని ప్రారంభించారు. నరసింహుల గూడెం చేరుకున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి గిరిజన దుస్తులను తొడిగి గ్రామస్తులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో శ్రీదేవి, డీఈవో బిక్షపతి, తాసిల్దారులు, ఎంపీడీవోలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పిల్లలకు సరైన ఆహారం విద్య నందించడంలో కృషి చేయాలి

## ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

చేవెళ్ల నియోజకవర్గం లోని బీసీ వెల్ఫేర్ సోషల్ వసతి గృహంలోని కి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి సమయపాలన పాటించడంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా లేవని ఆయన తెలుసుకున్నారు అదేవిధంగా హాస్టల్లోని విద్యార్థులకు ఆరోగ్య సమస్యలపై ఇలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తీర్చాలని అదేవిధంగా వంట వార్పులో ఎలాంటి తేడాలు లేకుండా రుచికరమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్న గురువులు ఎంతో కృషితో అందించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ప్రసాదు సన్నీ వెంకటేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఏక్ మామిడి గ్రామంలో సారీ ఫంక్షన్ లో పాల్గొన్న ఏక్ మామిడి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు. ముక్కు పరమేష్

గ్రామంలోని మొగుల్జాల కృష్ణ కూతురి శారీ ఫంక్షన్ లో పాల్గొన్న పార్టీ నాయకులు యువకులు ఒక శుభకార్యంలో తన కార్యకర్తలతో మిత్రులతో కలిసి శారి ఫంక్షన్ లో పాల్గొని ఆశీర్వదించడం జరిగిందని పేర్కొన్నారు అదేవిధంగా సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులుతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు బట్ట ఈశ్వర్ రాహుల్ నరేష్ నర్సింలు ప్రేమ్ కుమార్ నర్సింలు అశోక్ గురించి కమల్ తదితరులు పాల్గొన్నారు



# ఇది ఇల్లా? లేక ఇంటి ముసుగులో వ్యాపార సముదయమా...?

## ఏరూపంలో పంచాయతీ పన్ను చెల్లింపు...?

## నిగ్గు తేల్చాల్సింది అధికార్లే...?!

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరుల ఎత్తు గడలు రోజు రోజుకు మితిమీరి పోతుంది. బినామీ పేర్లు తో మరి రెచ్చిపోయి ఎంతటి కైన తెగిస్తున్నారు.అలాంటిదే పాడేరు నడి బొడ్డున మెయిన్ రోడ్ కి అనుకోని వున్న గంపరాయి హొటల్...? ఇది చూడముచ్చటికి ముందు ఒక భాగం హొటల్ గది గాను, వెనకాల ఉండేందుకు ఇంటి మాదిరి గాను, చేసి చూడు పంచాయతీ కాలువ సైతం ఆక్రమణ చేస్తూ వ్యాపార ప్రయోజనాలు చేకూర్చే విధంగా మొత్తం వ్యాపార సముదాయంగా మార్చి వేశారు. కాగా పంచాయతీ కి మాత్రమ ఇంటి పన్ను చెల్లింపులు చేస్తున్నట్లు సమాచారం, చాలా వ్యాపారం జరుగుతుంది. ప్రభుత్వనికి అధిక మొత్తంలో ఆదాయం రావాల్సి ఉన్నపటికీ గండి కోటి బినామీ పేర్లు తో నడపడం కూడా ఒక నేరమని కూడా తెలిసి కూడా దర్జాగా ఉంటారంటే ఎంత బరితెగింరో అర్థం చూసుకోవచ్చు. అంతే కాదు ఇటీవల కాలంలో ఇంటి పైన కూడా అనాది కారకంగా కూరగాయల దుకాణం కూడా వేయడం మరో నేరం ఎందు కంటే ఆ భవనం ఎప్పటిదో ఎవరికి ఎరుక...? ఏమైనా జరగా రానిది జరిగితే ఎవరు బాధ్యులు..? ఇలాంటి ప్రశ్నలు అనేకం ఉన్నమాట నిజమే కదా...? ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి సత్వర చర్యలు తీసుకుంటారో ఉపక్రమిస్తారో వేచి చూడాల్సి ఉంటుంది.



# నేలమర్రి స్టేజ్ మాధవరం వద్ద అండర్ పాస్ ఏర్పాటు చెయ్యాలి

## ఆర్.జి.ఎల్. ఫౌండేషన్ అధ్యక్షులు సామాజిక కార్యకర్త రాంపంగువెంకటేశ్వర్లు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 05

మునగాల:ఆర్.జి.ఎల్. ఫౌండేషన్ అధ్యక్షులు సామాజిక వేత్త రామపంగు వెంకటేశ్వర్ల ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడజరిగిందిస్టేజి వద్ద అండర్ పాస్ లేకపోవడం వలన రోడ్డు దాటుతుండగా సుమారుగా 20 మందికి పైగా మరణించారు జాతీయ రహదారి జిఎంఆర్ సంస్థకు ఎన్నోసార్లు విన్నవించినా ప్రయోజనం లేకపోయింది ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వం స్పందించి మాధవరం వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేసి మాధవరం నుండి నేలమరి వరకు డబల్ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది స్థానిక ఎమ్మెల్యే గారు గౌరవ మంత్రి గారు స్పందించి వెంటనే మా నేలమరి గ్రామానికి డబల్ రోడ్డు మరియు మాధవరం వద్ద మాధవరం గ్రామం నేలమరి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఎస్ ఏ ఎస్ సి ఐ(సాస్కి) పథకానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి.

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఎస్ ఏ ఎస్ సి ఐ(సాస్కి- స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్) పథకానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కుడా మినీ సమావేశమందిరం లో బల్దియా కు చెందిన వివిధ విభాగాల అధికారుల తో సాస్కి ప్రతిపాదనల రూపకల్పన పై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా రూపొందించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ దృశ్య మాధ్యమం ద్వారా అధికారులకు వివరిస్తూ నగరం లో సాస్కి రూపకల్పన పై చేపట్టాల్సిన విధి విధానాలను తెలియజేస్తూ 10 లక్షల జనాభా కేటగిరి లోకి నగరం వస్తుందని కార్యక్రమం లో భాగం గా స్పాంజ్ పార్క్ ల ఏర్పాటు గ్రౌండ్ వాటర్ రీచార్జ్ యూనిక్ ఐ డి హౌస్ నెంబర్ లు బావుల రీచార్జింగ్ నీటి వనరులపునరుద్దరణ ప్రభుత్వ ప్రైవేటు అసెస్మెంట్ ల మ్యాపింగ్ నైబర్ హుడ్ పార్క్ ల ఏర్పాటు వాటర్ సప్లై స్ట్రాం వాటర్ డ్రైన్స్ జీ ఐ ఎస్ మ్యాపింగ్ వంటి అంశాలను వివిధ దశలలో చేయడం వల్ల నగరాభివృద్ధికి దశల వారీగా నిధులు (ఇంటెన్సివ్స్)లభిస్తాయని సూచించిన నిబంధనల మేరకు కొన్ని.అంశాలకు డి పి ఆర్ సిద్ధం చేయాలని కొన్ని అంశాలకు నేరుగా ప్రతిపాదనలు పంపిస్తామని ఇందుకు సంబంధించి అన్ని అంశాలను క్రోడీకరించి సమగ్ర సమాచారం తో వారం లోగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ ఈ సందర్భం గా అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్ రవీందర్ రాడేకర్,డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి రవీందర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు ఏ సి పి లు ఇస్రత్ రజిత తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వేనుగోపాల వేంకటేశ్వర ఆలయంలో వికాస తరంగిణి వారి శ్రీ విష్ణు పారాయణము లక్ష దీపారాధన ప్రత్యేక పూజలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం స్థానిక ద్వారక పేట శ్రీ వేణుగోపాల వెంకటేశ్వరా స్వామి ఆలయంలో శ్రావణ శుద్ధ ఏకాదశి పురస్కరించుకుని ప్రాంతకాల ఉదయం వేద మంత్రాలచే పంచామృత అభిషేకం, మహా తిరుమంజనము అఖండ వస్త్రాలంకరణం ఆలయ అర్చకులు ఆరుట్ల వెంకటాచార్య, శ్రీధరాచార్య, గిరి, శ్రీనివాస్, వెంకటేష్ పురోహితులు ప్రత్యేక పూజలు చేశారు, వికాస తరంగిణి నర్సంపేట శాఖ వారిచే విష్ణు సహస్రనామార్చన జరిగింది, ఇందులో భాగంగా శ్రీ ద్వారకా వేణుగోపాల వెంకటేశ్వర అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి భక్తులచే సమస్త జనుల క్షేమం లోక కళ్యానార్థం మహా దీప సేవ, శ్రీ నారాయణ ఆస్థాక్షరీ మంత్రము 108 సార్లు, అనంతరం ప్రత్యేక హొమము పూర్ణహుతి కార్యక్రమము, ఓమ్ నారాయణ స్వాహాహా అని దంపతులు మహిళలు పాల్గొని శ్రీ రమా సత్యనారాయణ స్వామి వార్లకు శతనామార్చన, సత్య వ్రతము దంపతులు ఆచరించారు, అనంతరం తీర్థ ప్రసాధ వితరణ మహా ఆశీర్వాదం తొ కార్యక్రమం సుసంపన్నం ఐనది, ఇట్టి కార్యక్రమం లో ఆలయ కమిటీ పెద్దలు, దాతలు ద్వారక పేట నర్సంపేట గ్రామ భక్తులు వికాస తరంగిణి బాధ్యులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.




# ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 05

హనుమకొండ జిల్లాఎల్కతుర్తి మండలంలోని వీరనారాయణపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి ఇందిరమ్మ ఇళ్ళను పూర్తిస్థాయిలో నిర్మించాలనే ఉద్దేశంతోఇండ్లని మంజూరు చేయడం జరిగింది మంగళవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వీరనారాయణపురం గ్రామాన్ని సందర్శించి ఇండ్లను పరిశీలించడం జరిగింది జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల బాధితులతో మాట్లాడుతూ ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయని యెడల ఇల్లు లేని పేదలను గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మార్వో ఏఈలకు ఆదేశాలు ఇచ్చారు వీరి వెంట ఎమ్మార్వో ప్రసాదరావు మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి శ్రీనాథ్ యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రెటరీ మండ సుమన్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావుఇందిరమ్మ కమిటీ సభ్యులు మండ ఆనందం పుల్లూరి నర్సింగరావు చదిరం జ్యోతి మండ దివ్య చదిరం రాజు తది తరులు పాల్గొన్నారు



# బీసీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేస్తున్నాయి

## ఆవేదన వ్యక్తం చేసిన ఎంపీ రవిచంద్ర.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




దేశ జనాభాలో 60%పైగా ఉన్న బీసీలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏండ్లు సమీపిస్తున్నా రాజ్యాధికారంలో బీసీలకు సరైన వాటా లభించకపోవడం, చాలా కులాల వాళ్లు చట్టసభల్లో కాలు కూడా పెట్టకపోవడం బాధాకరమన్నారు.బీసీల పై ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా వివక్ష కొనసాగుతుండడం విచారకరమని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా , ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని,ప్రతి వార్షిక బడ్జెట్ లో 20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ ఆర్భాటంగా ప్రకటించి అధికారం లోకి వచ్చాక మాయ మాటలతో కాలం వెళ్లదీస్తున్నదని కాంగ్రెస్ వైఖరిని ఎండ గట్టారు కామారెడ్డి డిక్లరేషన్ లో, ఎన్నికల మేనిఫెస్టోలో,ప్రచార సభల్లో చేసిన వాగ్దానం మేరకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరాల్సిందేనని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్రానికి పంపించి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుందామని చూస్తున్నదని, కేంద్రంలోని బీజేపీ పాలకులు ఇది తెలంగాణకు సంబంధించిన అంశంగా చూస్తూ ఏ మాత్రం స్పందించడం లేదన్నారు.ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్,అన్ని వర్గాల ప్రజలు వత్తిడి పెంచడంతో తెలంగాణ పాలకులు, కాంగ్రెస్ నాయకత్వం దేశ రాజధాని ఢిల్లీ చేరుకుని హడాహుడి చేస్తున్నదని, ధర్నాలు, ప్రెస్ మీట్స్ వల్ల ప్రయోజనం ఉండదన్నారు.ప్రధాని నరేంద్రమోడీని ఒప్పించేందుకు సోనియా, రాహూల్ గాంధీల నేతృత్వంలో అఖిలపక్షాన్ని తీసుకెళ్లడమే ఉత్తమ మార్గమని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు.ప్రధాని మోడీ కూడా ఓబీసీకి చెందిన వారేనని,ఆయనపై మరింత వత్తిడి పెంచి ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టించేందుకు ఇదే సరైన సమయమన్నారు.కాంగ్రెస్,దాని నేతృత్వంలోని ఇండియా కూటమికి లోకసభ, రాజ్యసభ ల్లో 300 మందికిపైగా సభ్యులున్నారని,బీసీ బిల్లుకు సునాయాసంగా ఆమోదం లభిస్తుందని, ఇందుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీ రవిచంద్ర వివరించారు బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ మార్గదర్శనంలో బీసీలం రాజకీయ అస్తిత్వ, ఆత్మగౌరవ పోరాటం చేస్తున్నామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో, చట్టసభల్లో రిజర్వేషన్స్ సాధించే వరకు పోరాడుతూనే ఉంటామని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాఫీలను అందచేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో గ్రేటర్ వరంగల్ 16 డివిజన్ ధర్మారం కి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ప్రలోభాలకు, పైరవీలకి తావు ఉండదు అని అన్నారు.ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించు కోవాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసు కోవచ్చని అన్నారు.పేదింటి సొంత కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్య మవుతుంది, గత ప్రభుత్వ పాలకుల నిర్వా హకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు.భారత దేశంలోనే రూ.5 లక్షలతో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే ఏకైక పథకం అని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తా మన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదవాడి సొంతింటి కల నెరవేరుతుందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.



# ఉర్సు గణేష్ నిమర్జన ప్లాట్ఫామ్ నిర్మాణ లోపాల పై బల్దియా కమిషనర్ కు వినతి పత్రం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని ఉరుసు చెరువు వద్ద స్మార్ట్ సిటీ నిధుల కింద గణేష్ నిమజ్జన ప్లాట్ఫారం కృంగిపోయే ప్రమాదం ఉందని వాటర్ స్టోరేజ్ కట్ట తెగిపోయే అవకాశాలు ఉన్నాయని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లరవి మహానగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ కి వినతిపత్రం ఇచ్చినారు అధికారుల పర్యవేక్షణ లేకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన ఈ సంవత్సరం జరిగే గణేష్ నిమజ్జనం జరగకుండా పోయిందని కార్పొరేటర్ మరుపల రవి కమీషనర్ గారికి తెలియపరిచినారు కోట్లాది రూపాయలతో నిర్మించ తలపెట్టిన పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం లేదన్నారు ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టాలని కోరి నారు కమిషనర్ చాహత్ వాజ్పాయ్ గారు స్పందించి స్మార్ట్ సీటి నిధులు కింద తలపెట్టిన గణేష్ నిమజ్జన ప్లాట్ఫారం పరిశీలిస్తానని ఈ సంవత్సరం గతంలో జరిగిన ప్రదేశంలోనే గణేష్ నిమజ్జనం జరుగుటకు కార్పొరేషన్ ద్వారా అన్ని ఏర్పాటు చేస్తానని ఆమె తెలిపారు.



# ఆర్యవైశ్య ఫైనాన్స్ కార్పొరేషన్ అనుబంధ పరుపతి సంఘాలు సజావుగా సాగుతున్నాయి.

## వరంగల్ పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు మాజీ మేయర్ గుండా ప్రకాష్






వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ చౌరస్తా లోని పట్టణ ఆర్యవైశ్య భవన్ లో అధ్యక్షులు గుండా ప్రకాష్ అధ్యక్షతన మీడియా సమావేశం లో గుండా ప్రకాష్ మాట్లాడుతూ వైశ్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ డబ్బులు సత్రం పేరుతో లక్షల రూపాయలు వసూలు చేసింది గట్టు మహేష్ బాబు నువ్వుకాద. మీడియా సమావేశంలో నాపై అనుచితవ్యాఖ్యలు చేస్తున్నావు మంచి పద్ధతి కాదు.ఆర్య వైశ్య పేదింటి అమ్మాయిలకు సంఘం ద్వారా ఆర్థికంగా సహాయం చెయ్యడం జరుగుతుంది.ఆర్య వైశ్య సంఘం హాస్టల్ ట్రస్ట్ కోశాధికారిగా ఉన్న గట్టు మహేష్ బాబు భాద్యతలు చేపట్టకుండా ఉంటే నన్ను (గుండా ప్రకాష్) బాధ్యతలు అప్పగించారు.హాస్టల్ బిల్డింగ్ కట్టే బాధ్యత తీసుకోకుండా ఒక వ్యక్తిని మధ్యలో పెట్టి అడ్డుపుల్ల పెట్టావ్.నేను ఒక కార్పొరేటర్ మేయర్ గా చేసిన చరిత్ర నాది. నీకు ఎం చరిత్ర ఉంది. నన్ను లుచ్చా అనడం ఎంతవరకు సబబు ప్రజలకు తెలుసు ఎవరు లుచ్చానో రాజకీయాలను సంఘంలో పెట్టి విభేదాలు సృష్టిష్టున్నావ్ ఆర్య వైశ్య ఫైనాన్స్ కార్పొరేషన్ సంఘం మళ్ళీ యదా విధిగా నడుస్తుంది.సభ్యులు వచ్చి డబ్బులు కడుతున్నారు. గట్టు మహేష్ బాబు మీద పరువు నష్టం దావా వేస్తా ఆయనకు సపోర్ట్ చేసేవారికి తెలుపుతున్న మహేష్ బాబు కి సపోర్ట్ చేయకండి.వరంగల్ నగరంలో నేను మేయర్ గా ఉన్నసమయంలో కులమతాలకు అతీతంగా దేవాలాయాలకు, మసీదు లకు 100 కోట్ల డబ్బు పెట్టిన చరిత్ర నాది.ఎం లేని నువ్వు దౌర్జన్యం చేయడం ఎంతవరకు సబబు ఆర్య వైశ్యులలో ఆర్థికంగా డబ్బులు లేనివారికి, జీవనోపదికి డబ్బులు ఇవ్వడం , ఆరోగ్య సమస్యలకు ఆర్థికంగా సహాయం చేస్తున్నా ఇవ్వాళ నేను సంఘంలో కూర్చున్న రా మాట్లాడుదాం ఈ రోజు నీకు సవాల్ చేస్తున్న వ్యక్తిగత ఆరోపణలు పక్కనపెట్టి ఆర్యవైశ్య సంఘం గురించి చర్చకు రా.కొండా మురళి కొండా, సురేఖల ను మిస్ గైడ్ చేస్తున్నారు. ఆర్య వైశ్య సత్రం లెక్కలు చూపెడ్తున్నావా నీవు వా నా విశ్వసనీయతను నిలదీసే అర్హత లేదు అని విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సమావేశంలో అడక్ కమిటీ కన్వీనర్ సీతారాం, పాపారావు, గాదె వాసుదేవరావు, మల్యాల వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి.

## బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు చీమల బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇంటింటికి బిజెపి - ప్రతి గడప గడపకి బూత్ అధ్యక్షుడు" 'మహా సంపర్క్ అభియాన్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా "బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్" పాల్గొని గ్రామీణ వికాసం బిజెపితొనే సాధ్యం అనే నినాదంతో గడప గడపకు వెళ్లి 11 ఏళ్ల మోదీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మార్పురాలే, బతుకులు మారలే అని, కాంగ్రెస్, బిఆరెస్ దొందూ దొందే అని, అవినీతికి కంచుకోట కాంగ్రెస్, అవినీతిపై కట్టిన కోట బీఆరెస్, స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాసిన కాంగ్రెస్. తమ పదవికాలం ముగిసినా, ఇంకా పెండింగ్ బిల్లులు కోసం నిరీక్షిస్తున్న సర్పంచులు. కాంగ్రెస్ నాయకుల అనుచరులకే ఇందిరమ్మ ఇళ్ళు. విద్యుత్ కోతలు, అసంపూర్ణ ధాన్య సేకరణ, కౌలు రైతు భరోసా లేకపోవడంతో అన్నదాతల అష్టకష్టాలు. 2500/- ఆర్థిక సాయం, ఉచిత స్కూటీలు, కల్యాణలక్ష్మి తులం బంగారం కోసం ఆడబిడ్డల ఎదురుచూపులు. గ్రామీణ అభివృద్ధిని గాలికొదిలేసిన కాంగ్రెస్ అని ఆయన అన్నారు.దీ సాగు చేసే రైతు బాగు కోరుతూ 31.2 లక్షల మందికి పెట్టుబడి సాయం అంధిచింది బిజెపి. అన్నదాతపై ఎరువుల భారం తీరుస్తూ 40,000/- కోట్ల సబ్సిడీలు అంధిచిన బిజెపి. పండించిన ప్రతి గింజను కొంటూ వరి ధాన్య సేకరణపై 11ఏళ్లలో రూ. 1.5 లక్షల కోట్లు వెచ్చించింది బిజెపి. అంత్యోదయ లక్ష్యంతో 5.67 లక్షల కుటుంబాలకు చెందిన 1.9 కోట్ల మంది లబ్దిదారులకు ఉచిత బియ్యం పంపిణీ చేసి అందరి ఆకలి తీర్చింది బిజెపి. గ్రామీణ జీవనోపాధి మెరుగుపర్చడం కోసం 56 లక్షల మందికి పని కల్పించి 22,000/- కోట్లు వెచ్చించింది బిజెపి. చట్టసభల్లో 33% రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి కీలక నిర్ణయాలతో సాకరమైన మహిళా సాధికారత. గ్రామభివృద్ధి విషయంలో మహాత్మా గాంధీ ఆశయాలు నెరవేరాలన్నా. మోదీ సంకల్పం సాకారం కావాలన్న.. అంకితభావం ఉన్న నాయకుడు ఉండాలి. చిత్తశుద్ధితో పని చేయగలగాలి. ఈ



లక్షణాలు ఉన్న వారినే ఎంపిక చేసి బిజెపి బలపరుస్తోంది. బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, మీ గ్రామం అభివృద్ధికి తొడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్, మండల ప్రభారి రేసు శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి జాటోత్ రవి, ఉపాధ్యక్షులు గోనె సంపత్, కిసాన్ మోర్చా అధ్యక్షులు చీమల చంద్రయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు గొల్లపల్లి సంతోష్, మండల ఉపాధ్యక్షులు పాయలి యాకయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాదావత్ మారుతి, బూత్ అధ్యక్షులు నవీన్, భాస్కర్.వెంకన్న. కుమారస్వామి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు తాటికాల నరసయ్య, సీనియర్ నాయకులు భోగ సుధాకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వేనుగోపాల వేంకటేశ్వర ఆలయంలో దీప సేవ సత్య వ్రతము.

## కుటుంబ శ్రేయస్సు కోసం ఏకాదశి ఉపవాసం ఉండాలి,

### ఆలయ దర్శనం చేసుకోవాలని పురోహితులు ఆరుట్ల శ్రీధరాచార్య పిలుపు

నర్సంపేట నీలగిరి వార్త.

మంగళవారం స్థానిక ద్వారక పేట శ్రీ వేణుగోపాల వెంకటేశ్వరా స్వామి ఆలయంలో శ్రావణ శుద్ధ ఏకాదశి పురస్కరించుకుని ప్రాంతకాల ఉదయం వేద మంత్రాలచే పంచామృత అభిషేకం, మహా తిరుమంజనము అఖండ వస్త్రాలంకరణం ఆలయ అర్చకులు ఆరుట్ల వెంకటాచార్య, శ్రీధరాచార్య, గిరి, శ్రీనివాస్, వెంకటేష్ పురోహితులు ప్రత్యేక పూజలు చేశారు, వికాస తరంగిణి నర్సంపేట శాఖ వారిచే విష్ణుసహస్రనామార్చన జరిగింది, ఇందులో భాగంగా శ్రీ ద్వారకా వేణుగోపాల వెంకటేశ్వర అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి భక్తులచే సమస్త జనుల క్షేమం లోక కళ్యానార్థం మహా దీప సేవ, శ్రీ నారాయణ ఆస్థాక్షరీ మంత్రము 108 సార్లు, అనంతరం ప్రత్యేక హెూమము పూర్ణహుతి కార్యక్రమము, ఓమ్ నారాయణ స్వాహాహా అని దంపతులు మహిళలు పాల్గొని శ్రీ రమా సత్యనారాయణ స్వామి వార్లకు శతనామార్చన, సత్య వ్రతము దంపతులు ఆచరించారు,శ్రీధరాచార్య మాట్లాడుతూ అందరూ కూడా ఏకాదశి ఉపవాసం వల్ల ఇంటిల్లి పాధి శుభములు చేకూరుతా య్యని చెప్పారు అనంతరం తీర్థ ప్రసాధ వితరణ మహా ఆశీర్వాదం తొ కార్యక్రమం సుసంపన్నం ఐనది, ఇట్టి కార్యక్రమం లో ఆలయ కమిటీ పెద్దలు, దాతలు ద్వారక పేట నర్సంపేట గ్రామ భక్తులు వికాస తరంగిణి బాధ్యులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.



# చెత్త తరలింపు వాహనాల సమాచారం ఐసిసిసి కి అనుసంధానం చేయాలి.

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

### ఐసిసిసి కేంద్రాన్ని ఆకస్మికం గా తనిఖీ చేసిన కమిషనర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

చెత్త తరలింపు వాహనాల సమాచారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి) కి అనుసంధానం చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐసిసిసి కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేసి నిర్వహణ తీరును అధికారులు సిబ్బందినీ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రానికి సానిటేషన్ కు సంబంధించిన వాహనాలైన స్వచ్ఛ ఆటోలు చెత్త తరలింపు ట్రాక్టర్లు, జెసిబి లు, టిప్పర్లు అనుసంధానం చేయాలని, ఇట్టి వాహనాలు పనిచేస్తున్నాయా? వాహనాలు ఆగితే ఎందుచేత ఆగాయి? అని ఐ సి సి సి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ద్వితీయ ట్రాన్స్ఫర్ స్టేషన్ లలోని పార్కింగ్ ప్రాంతాల్లో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, సానిటరీ ఇన్స్పెక్టర్ల వారిగా కేటాయించిన వాహనాలకు ప్రత్యేక గుర్తింపు నంబర్ లను కేటాయించడం జరిగిందని, అట్టి లింక్ ను వారికి అందజేసిన తర్వాత ఆప్ ద్వారా వాహన దారులు డౌన్లోడ్ చేసుకొవాలని తర్వాత సానిటరీ ఇన్స్పెక్టర్ల వారిగా రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, 24/7 డ్యూటీ లో అందుబాటులో ఉండాలని, అలారం సిస్టమ్ పనిచేయాలని, డంప్ యార్డ్ లో ట్రాన్స్ఫర్ స్టేషన్ లను ఐసిసిసి కి అనుసంధానించి పని చేసేలా చూడాలని డి సెంట్రలైజ్డ్ ట్రాన్స్ పోర్ట్ కేంద్రాలను విలీన గ్రామాల్లో ఏర్పాటు చేయాలని, కాంపాక్టర్ లను పునరుద్ధరించి 3 వాట్స్ సామర్థ్యం తో ఒక్కో కాంపాక్టర్ ను ఏర్పాటు చేయాలని ఇంకా అదనం.గా ఉన్న జవాన్ లను టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్లాస్టిక్ ఎన్ఫోర్స్మెంట్ లలో వినియోగించే విధం గా చూడాలని సి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఐ టి మేనేజర్ రమేష్ ఐసిసిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

జనరల్ న్యూస్

# ఎమ్మెల్యే, ఎస్పీ ఆశీస్సులతో కాంగ్రెస్ నేత శ్రీశైలం ఘనంగా జన్మదిన వేడుకలు





**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 5:**

అతి చిన్న వయసు నుండే ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకెళు తున్న గట్టుప్పల్ మండలం తేరటుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, తాజా మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం తన జన్మదిన వేడుకలను మంగళవారం ఉదయాన్నే దేవాలయానికి వెళ్లి అర్చకులచే ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. భగవం తుని అనుగ్రహంతోనే ఏదైనా సాధించ వచ్చని, మానసిక ప్రశాంతత దైవ సన్నిధిలోనే దొరుకుతుందని తన గ్రామం లోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా కుటుంబ సభ్యులతో కలిసి ముత్యాలమ్మ తల్లి అమ్మవారి కి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని శ్రీశైలం అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం నియోజకవర్గ పర్యటనలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురం మండలం చిమిర్యాలలోఉన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులు తీసుకుని కేక్ కట్ చేసి, స్వీట్లను పంచుతూ.. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి శాలువా కప్పి ఆశీస్సుల తో పాటు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఆదర్శంగా నిలిచిన నేత సర్పంచ్‌గా తన పదవిలో ఉన్న సమయంలో వీరమల్ల శ్రీశైలం అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేశారు. గ్రామ ప్రజల అత్యవసర అవసరాల కోసం అంబులెన్స్ అందుబాటులోకి తేవడం, నిరుపేదలకు అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం, పిల్లల చదువుల కోసం పాఠశాలలకు నిధుల సమకూర్చడం వంటి అనేక సామాజిక కార్యక్రమాల ద్వారా ఆయన గ్రామస్థుల ఆదరణను పొందారు. హైదరాబాదులో హయత్ నగర్‌లో కూడా వేడుకల హర్షధ్వానాలు ఇటు హైదరాబాద్ హయత్‌నగర్ కాలనీలోని స్వగృహంలో స్నేహితులు, పార్టీ శ్రేణుల సమక్షంలో మరొక వేడుక నిర్వహించారు. ఈ వేడుకలో సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపెల్లి నరసింహ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భం గా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ, “శ్రీశైలం ప్రజల మధ్య నిస్వార్థంగా పనిచేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రాబోయే రోజుల్లో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం” అన్నారు. నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో దేవాలయాల నిర్మాణాలకు విరాళాలు అందిం చడమే కాకుండా, ఉత్సవాల సందర్భం గా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తుల మనసు గెలుచు కున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందారు. వీరమల్ల శ్రీశైలం కుటుంబం భగవంతుని ఆశీస్సులతో సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఆయన ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయాలని ఆశిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీలగిరి వార్త దినపత్రిక ఎడిటర్ గుంటోజు విష్ణుమూర్తి, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు చలమల్ల వెంకటరమణారెడ్డి, సాపిడి ఉపేందర్, ఏషాల శ్రీనివాస్, అచ్చిని చిన్న మల్లయ్య, బండ కృష్ణయ్య, పాత్రికేయ మిత్రులు వర్కాల అశోక్, పగిళ్ల కోటి, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.















# తాటి చంద్రశేఖర్ ను సన్మానం చేసిన మానవ హక్కుల సంఘం

### నూతనంగా బాధ్యతలు తీసుకున్న తాటి చంద్రశేఖర్..

నీలగిరి వార్త నిజామాబాద్ ప్రతినిధి...

కామారెడ్డి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి శ్రీ టి, చంద్రశేఖర్ గారిని సన్మానించిన రాష్ట్ర మానవ హక్కుల సహాయ సంగం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ శ్రీ ఎం కె సలీం మరియు మహిళ రాష్ట్ర చైర్మన్ షబానా బేగం, తెలంగాణ జోనల్ వక్త న్యాయవాది ఇక శ్రీనివాసరావు, మరియు ఇతర న్యాయవాదులు టి నరసింహ చారి న్యాయవాది హైకోర్టు, న్యాయవాది కే అనిత, న్యాయవాది టి.ఎన్. నారాయణ,న్యాయవాది అహ్మద్ ఈ సందర్భంగా నూతనంగానియమితులైన ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి తాటి చంద్రశేఖర్ ను శాలువా, మెమెంటు తోఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా న్యాయమూర్తి టి చంద్రశేఖర్ మాట్లాడుతూ న్యాయపరమైన సమస్యలకు వెంటనే పరిష్కారం చేస్తానని తెలియజేశారు. అలాగేమానవ హక్కుల సహాయ సంఘ ప్రతినిధులను అభినందించారు. ఈక శ్రీనివాస్ రావు న్యాయవాది మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులను కూడా మెజిస్ట్రేట్గా, జడ్జిలుగా, ఏపీపీలుగా శిక్షణ తరగతులు నిర్వహించి నియమించాలని కోరారు.



# కరాటేలో ఒకినావ స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారుల ప్రతిభ

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని ముస్లిం షాదిఖానలో ఈ నెల 3వ తేదీన గోజు రోయ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ స్థాయి కరాటే పోటీల్లో వేములవాడ పట్టణానికి చెందిన ఒకినావ స్పోర్ట్స్ అకాడమీ చెందిన 40 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచినట్లు జిల్లా ఓకినావ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్ సీనియర్ మాస్టర్ అబ్దుల్ మన్నాన్ తెలిపారు ఈ సందర్భంగా క్రీడాకారులు 20 బంగారు 8 వెండి 12 కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు విజేతలను సీనియర్ మాస్టర్లు కె.వసంత్ కుమార్ అక్బర్ ఖాన్ అక్బర్ ఖాన్ జిల్లా కరాటే మాస్టర్లు ఆర్ విజయ్ నేరెళ్ల శ్రీధర్ గౌడ్ రామకృష్ణ కనకయ్య కనకరాజు అభినందించారు ఈ కార్యక్రమంలో ఒకినావ స్పోర్ట్స్ అకాడమీ జిల్లా కోచ్ లు ఎం తిరుపతి కే రాజశేఖర్ అర్జున్ సింగ్ అప్సర్ పాల్గొన్నారు.



# హన్మజిపేట చంద్రగిరి ఫాజుల్ నగర్ అంగన్వాడీ సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ చంద్రగిరి వేములవాడ రూరల్ హన్మాజిపేట2 ఫాజుల్ నగర్ 2 తూర్కాశినగర్ లో ఐసీడీఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు సుప్రవైజర్లు అంజమ్మ సరిత ఆధ్వర్యంలో ఆగస్టు 1వ నుండి 7వరకు తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమలు ఘనంగా అంగన్వాడీ టీచర్లు పర్యవేక్షణలో తల్లిపాలు వారోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమంలోని తల్లులు పాలిచ్చే స్త్రీలకు తల్లి పాల ప్రాముఖ్యతను చెప్పడం కొలొస్ట్రమ్ గురించి బాలంతలు మొదటిసారిగా పాలు పిల్లలకి ఇచ్చే యొక్క వివరణ మరియు దానిలో విటమిన్లు ఏడిఈకే మరియు రోగనిరోధక శక్తి కోసం ప్రతిరోధకాల సమృద్ధిగా ఉంటుంది శిశువులకు మొదటి ఆరు నెలలు నీరు లేదా ఇతర ద్రవాలు ఇవ్వకుండా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచన అంగన్వాడీ టీచర్లు చంద్రగిరి పద్మ హన్మజీపేట అమృత ఫాజుల్ నగర్ తూర్కశి నగర్ టీచర్ యేసుమణి ఆశా వర్కర్లు తల్లులు గర్భిణీ స్త్రీలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు



# అంతారంలో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

తాండూరు, ఆగస్టు 5 :

తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం తాండూరు మండలం అంతారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సి డి పి ఓ శ్రీలక్ష్మి , సూపర్ వైజర్ నిర్మల సందరించారు. ఈ సందర్భంగా సి డి పి ఓ శ్రీలక్ష్మి మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కారం అన్నారు. గర్భిణీ స్త్రీలకు, పుట్టిన బిడ్డలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జయశీల, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



# క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడేవిదంగా కృషి చేయాలి.

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ డివిజన్ సంబంధించి పెండింగ్ మరియు ప్రస్తుత కేసుల పురోగతి పై విశ్లేషణ చేయడంతో పాటుగా సబ్ డివిజన్ పరిధిలో నమోదైన నేరాల వివరాలు నేరాల నివారణకు అసాంఘికా కార్యకలాపాల కట్టడికి ముందస్తుగా తీసుకోవలసిన చర్యలు మొదలగు అంశాలపై దిశ నిర్దేశం చేసిన ఏఎస్పీ అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూనేర విచారణ నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు శిక్షలు పడే అవకాశం ఉంటుందని పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ త్వరగతిన పరిష్కరించాలని ఆదేశించారు సుదీర్ఘంగా పెండింగ్లో ఉన్న కేసులపై సబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లు తరచు రివ్యూ చేస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి కృషి చేయాలన్నారు సబ్ డివిజన్ పరిధిలో తరుచుగా నేరాలకు పాల్పడే నేరస్థులపై రౌడీ షీట్స్ ఓపెన్ చేయాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే గుర్తించి వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లాలో ఉన్న రౌడి షీటర్స్ పై నిఘా కఠినతరం చేసి తరచు తనిఖీ చేస్తూ వారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు నిషేధిత గంజాయి అక్రమ ఇసుక రవాణా పీడీఏస్ బియ్యం అక్రమరవాణా జూదం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు గ్రామాల్లో పట్టణాల్లో విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి సారిస్తు విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు సందర్శిస్తూ ప్రజలలో సస్సబంధాలు మెరుగుపర్చుకోవాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా ప్రజలకు సైబర్ నేరాలు గంజాయి వలన కలుగు అనర్థాలపై చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ లు నిర్వహించాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈసమావేశంలో సిఐలు వీరప్రసాద్ శ్రీనివాస్ వెంకటేశ్వర్లు ఎస్ఐ లు సబ్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టు పై కామారెడ్డి జిల్లా కేంద్రంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారంపై మంగళవారం రోజున మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీశ్ రావు తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు పై పవర్ ప్రజెంటేషన్ పాయింట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియజేసే విధంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గంప గోవర్ధన్ పార్టీ ఆఫీస్ లో ఎల్ ఈ డి స్క్రీన్ పెట్టి జిల్లా ముఖ్యనాయకులు సమక్షంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షించారు. ఇట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ %ు% మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, జుక్కల్, ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే, జాజల సురేందర్, కామారెడ్డి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు యంకె ముజీబోద్దీన్, బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ జుబేర్ మరియు కామారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తు పనులను చేపట్టి వాడుకలోకి తీసుకురావాలి

### పాఠశాలల్లో మరమ్మతుల పనులు నాణ్యవంతంగా ఉండాలి

### పాఠశాల ఆవరణంలో పారిశుద్ధంతో పాటు మొక్కలు నాటాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మంగళవారం దౌల్తాబాద్, బాలంపేట్, గోక ఫసల్ బాద్ లలో గల ప్రభుత్వ పాఠశాలు, బాలంపేట్ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో మరమ్మత్తు పనులు నాణ్యవంతంగా ఉండాలని, టాయిలెట్లు, పాఠశాల గదులకు తలుపులు, కిటికీలు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బాల బాలికలకు అనుగుణంగా టాయిలెట్ల ఏర్పాట్లను చేసుకొని పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. స్కావెంజర్ల సిబ్బంది వివరాలతో పాటు నెలవారి జీతాల చెల్లింపులపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాల్లో పారిశుధ్యంతో పాటు పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేవిధంగా మొక్కలు నాటాలని కలెక్టర్ అధికారులు సూచించారు. బాలంపేటలోని కేజీబీవీ పాఠశాలలో చేపట్టే పనులతో పాటుగా పడకగదుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అదేవిధంగా ప్రహరీ చుట్టుగా బ్లూ షీట్లను అమర్చాలని కలెక్టర్ సూచించారు. కోకా పసల్ బాద్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం అంచనాలను రూపొందించి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుసంధాన రోడ్డును ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం దౌల్తాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన క్రమం లో రెవెన్యూ సదస్సుల్లో వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వారంలోపు సమస్యలను పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు. పర్యటనలో భాగంగా హాజరు పట్టికలను పరిశీలించి సకాలంలో పాఠశాలకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఇఓ రేణుకాదేవి, ఎంఈఓ వెంకటస్వామి, పంచాయతీరాజ్ ఏఈ నాగేంద్ర లతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళ పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన వ్యక్తి రిమాండ్ కి తరలింపు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామానికి చెందిన హుస్సేన్ అనే వ్యక్తి ఒక మహిళ పట్ల అసభ్యకరంగా వ్యవహరించటం వీడియో తీయుటకు ప్రయత్నం చేయటం వంటి చర్యల కారణం గా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించటం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ అంజయ్య మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్యకరం గా వ్యవహరించిన మహిళల ను శారీరకంగా మానసికంగా హింసించిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అని మహిళలు వారి పై జరుగుతున్న చర్యలు మౌనంగా భరించద్దు అని ధైర్యంగా ముందు కు వచ్చి సంబందిత పోలీస్ స్టేషన్లో కానీ జిల్లా షీ టీమ్ కి గాని సంప్రదించాలి అని సూచించారు.

# రామన్నపేట నర్సింగాపూర్ విలాసాగర్ అంగన్వాడీ కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం రామన్నపేట నర్సింగాపూర్ విలాసాగర్ అంగన్వాడీ కేంద్రాలలో తల్లి పాల వారోత్సవాలు సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల ఆధ్వర్యంలో గర్భిణీ లకు శ్రీమంతలు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసాలు అన్న ప్రసన్న కార్యక్రమలు నిర్వహించారు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి వివరించారు తల్లిపాల ప్రాముఖ్యతను చెప్పడం జరిగింది కొలెస్ట్రామ్ మొదటిసారి తల్లి ఇచ్చే పాలలో రోగనిరోధక శక్తి విటమిన్లు ఏడీఈకే సమృద్ధిగా ఉంటదని ముర్రు పాలు చాలా విటమిన్ కలిగి ఉంటావని తెలిపారు అంగన్వాడీ టీచర్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రాధిక శంకరమ్మ వజ్రమ్మ రాజేశ్వరి రామన్న పేట్ ఏఎన్ఎం వరలక్ష్మి ఆశ వర్కర్లు అనిత ఆయాలు గర్భిణీ స్త్రీలు కిషోర బాలికలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ను వీక్షిస్తున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్టుపై విష ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టేందుకు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు నిర్వహించిన పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ను ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ భవన్ లో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాజీ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందాం చక్రపాణితో కలిసి వీక్షిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభాల మల్లారెడ్డి జక్కుల నాగరాజ్ యాదవ్ గజ బింకర్ రాజన్న రాఘవరెడ్డి కృష్ణ హరి గుండారపు కృష్ణారెడ్డి చీటి లక్ష్మణ్ రావు నరసింహారెడ్డి మాజీ కౌన్సిలర్లు దార్ల సందీప్ కల్లూరి రాజు ఎల్లయ్య, వివిధ మండలాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# సీఎం ఆర్ఎఫ్ ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన భీమ్ భరత్

నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మంగళ వారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి (సిఎంఆర్ఎఫ్) సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను లబ్ధి దారులకి చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ లబ్ధిదారులకు అందజేశారు..ఆయా వివరాలు శంకర్ పల్లి , నవాబ్ పెట్ , మండలాల సంబంధించిన 7 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు... మొత్తం రూపాయలు :3,48,500/- (మూడు లక్షల 48 వేల ఐదు వందల రూపాయలు) ఈ సందర్భంగా వారు మాట్లడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయం పేదల వరం అని తెలిపారు మరియు వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ నవాబ్ పెట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డ,, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గణపురం ప్రసాద్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి , నవాబ్ పేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి శేఖర్, చేవెళ్ళ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మొయినాబాద్ మండలం అధ్యక్షులు మాణయ్య, మాజీ ఎంపీ టీసీ కేబుల్ రాజు, చేవెళ్ళ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, చేవెళ్ళ మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు....



జనరల్ న్యూస్

# ఆగస్టులో పెరగనున్న యూరియా వినియోగం

## మరో 3 లక్షల మెట్రిక్ టన్నులయూరియా అవసరం

## తఓణం విడుదల చేయాలని కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ

హైదరాబాద్,ఆగస్ట్5(నీలగిరి వార్త):

రాష్ట్రంలో ఆగస్టు నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని, దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రానికి తగినంత యూరియా సరఫరా చేయాలని కేంద్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ నెలలో ధాన్యం, పత్తి, మక్క వంటి పంటలకు యూరియాను పైపాటు-గా వాడుతారని, ఇలాంటి పరిస్థితులలో యూరియా సరఫరాలో ఎలాంటి ఆలస్యం తలెత్తిన పంటల దిగుబడులపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశముందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. అయితే, ఆగస్టు నెలలో పంటల అత్యధిక యూరియా వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతోందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. గత ఏప్రిల్ 1వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు రాష్ట్రానికి 6.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 4.51 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా మాత్రమే జరిగిందన్నారు. ఇదే సమయంలో ఏప్రిల్ ప్రారంభం నాటి నిల్వలు కూడా వాడుకొని 5.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు విక్రయించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు నెలకు రాష్ట్రానికి 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించి, అందులో 1.31 లక్షల మెట్రిక్ టన్నులు దేశీయంగా, 0.39 లక్షల మెట్రిక్ టన్నులు దిగుమతి ద్వారా ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో దిగుమతిగా రావాల్సిన యూరియాకు సంబంధించి షిప్ మెంట్ వివరాలు ఇంకా రాలేదని మంత్రి అన్నారు. అంతేకా కుండా దేశీయ సంస్థల నుండి 11,000 మెట్రిక్ టన్నులు, ఇతరత్రా 7,000 మెట్రిక్ టన్నులు ఆగస్టులో ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, వారు సరఫరా చేయలేమని తెలియజేసినట్టు- పేర్కొన్నారు. ఏప్రిల్ నుండి జులై వరకు రాష్ట్రానికి రావాల్సిన యూరియాలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు కొరత ఏర్పడిందని, ఈ విషయంలో కేంద్ర రసాయనాలు,



ఎరువులు శాఖ మంత్రి జెపి నడ్డా తక్షణ చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా కోరారు. అదేవిధంగా ఈ ఆగస్టులో సరఫరా చేయలేమని చెప్పినందువల్ల ఏర్పడిన 18,000 మెట్రిక్ టన్నుల కొరతను భర్తీ చేయాలని అన్నారు. ఆగస్టు నెలలో కేటాయించిన విధంగా రాష్ట్రానికి దిగుమతి ద్వారా అందాల్సిన 39,600 మెట్రిక్ టన్నుల యూరియాను ఈ నెల 20వ తేదీకి ముందు రాష్ట్రానికి చేరే నౌకల ద్వారా ఇవ్వాలని అన్నారు. దాంతో పాటు- ఏప్రిల్ నుండి జూలై మధ్య ఏర్పడిన 2.10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరతను కూడా ఆగస్టు నెలలో మంజూరు చేయాలని లేఖ ద్వారా అభ్యర్థించారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగు అవుతున్న పంటలకు యూరియా లభ్యత నిరవధికంగా ఉండేలా చూసేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## కేంద్ర మంత్రిని కలసి వినతి పత్రం అందజేసిన ఎంపీ ఎమ్మెల్యేలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని మంగళవారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య గార్లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కు ఆమోదం తెలిపినందుకు వారు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే, పెద్ద విమానాల రాకపోకలకు వీలు కల్పించేలా అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. ఎయిర్ పోర్టు భూసేకరణ కోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం రూ.205 కోట్ల నిధులు మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ఆ భూమిని విమానాశ్రయ విస్తరణ కోసం ఉచితంగా అందజేస్తుందని ఎంపీ తెలియజేశారు. మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధితో వరంగల్ ప్రజలకు మెరుగైన విమాన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని, పర్యాటకం, వ్యాపారంతో పాటు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వరంగల్ లో విమానాశ్రయ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతుల కల్పన భూసేకరణ అనంతరం విమాన రాకపోకలు ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.



# మరుభూమిని తలపిస్తున్న ధరాలి గ్రామం

## సహాయక చర్యలకు రంగంలోకి దిగిన ఆర్మీ

డెహ్రాడూన్,ఆగస్ట్5(నీలగిరి వార్త):

ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో మెరుపు వరదలు సృష్టించిన బీభత్సంతో ధరాలీ గ్రామం మరుభూమిని తలపిస్తోంది. ఈ క్రమంలో ఆర్మీని రంగంలోకి దించారు. సహాయకచర్యల్లో వారు వెంటనే దిగిపోరులను రక్షించే పనిలో పడ్డారు. ఇకపోతే భారీ ఎత్తున బురద వరద ధరాలీని కప్పేసింది. దీనికి సంబంధించి వెలుగులోకి వచ్చిన ఒక వీడియో హృదయాలను కలచివేస్తోంది. దూసుకొస్తున్న జలప్రవాహాన్ని తప్పించు కునేందుకు.. సహాయం కోసం ఆర్తనాదాలు చేసుకుంటూ కొందరు పరుగులు తీసిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఆ ప్రకృతి విలయం వారితో సహా అన్నింటిని జలసమాధి చేసింది. ఈ ఘటనలో ఇప్పటివరకు పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతయ్యారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సహాయ చర్యలు చేపడుతున్నాయి. పర్వత సానువుల్లో ఉన్న ధరాలీ గ్రామంపై ఒక్కసారిగా జల ప్రవాహం విరుచుకుపడటంతో ఊరంతా అతలాకుతలమైంది. హోటళ్లు, నివాస భవనాలు కొట్టుకుపోయాయి. ఇప్పటి వరకు నలుగురు మృతి చెందినట్లు- అధికారులు చెబుతున్నప్పటికీ.. ఆ సంఖ్య భారీగా పెరిగే అవకాశాలు ఉన్నట్లు- సమాచారం. ఘటన తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇండియన్ ఆర్మీ రంగంలోకి దిగింది. 150 మంది సైనికులను ఘటనాస్థలానికి పంపినట్లు- ఆర్మీ తన అధికారిక 'ఎక్స్'లో పేర్కొంది. హర్షిల్‌లోని ఆర్మీ క్యాంప్‌నకు దాదాపు 4 కి.మీ దూరంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపింది. సమాచారం తెలుసుకున్న 10 నిమిషాల వ్యవధిలోనే సైన్యం అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు- ఎక్స్‌లో పేర్కొంది. ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతోందని.. ఇప్పటి వరకు 20 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లు- తెలిపింది. వారందర్నీ హర్షిల్‌లోని ఆర్మీ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు- తెలిపింది. మరోవైపు స్థానిక పోలీసులు, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. గ్రామం మొత్తం బురద నీటితో నిండిపోవడంతో సహాయక



చర్యలకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. మీటర్ల మేర పేరుకుపోయిన బురదను తొలగించి.. బాధితులను బయటకు తీసుకురావడం కత్తిమీద సాములా మారింది. మరోవైపు ఆకస్మిక వరదలకు గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురిసిన కుంభవృష్టి కారణంగానే ఒక్కసారిగా వరద ప్రవాహం ముంచుకొచ్చినట్లు- ప్రాథమిక అంచనాకు వచ్చారు. ధరాలీ ఘటన జరిగిన కొద్దిసేపటికే ఉత్తరకాశీలోని సుఖీ టోప్‌లోనూ మెరుపు వరదలు సంభవించాయి. దీంతో పలు ఇళ్లకు తీవ్ర నష్టం వాటిల్లగా.. మరికొన్ని కొట్టు-కుపోయాయి. ఈ విపత్తులపై ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ కాలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు, ప్రసవాల సంఖ్య పెరగాలి.

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలని, అదేవిధంగా ప్రసవాల సంఖ్య పెరిగేవిధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం తనిఖీలలో భాగంగా ఓపి రిజిస్టర్, ఈ- ఔషదీ ఇండెంట్ చేసే విధానము , రోగులకు అందుతున్నటువంటి వైద్య సేవలు, ఫార్మసీ నిర్వహిస్తున్న తీరు, టీ హబ్ కు ల్యాబ్ శాంపుల్స్ పంపిస్తున్నటువంటి తీరును కలెక్టర్ పరిశీలించారు. వాటికి సంబంధించిన వివరాలను వైద్యాధికారి, వైద్యులు, సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సమావేశంలో ఆశా కార్యకర్తలతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న విధులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. %బాూవీ% నుండి %హీూవీ% పిల్లలను మానిటరింగ్ చేస్తున్న తీరును తెలుసుకుని ప్రతి ఒక్కరిని ఖచ్చితంగా మానిటరింగ్ చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవాలు 100% జరిగే విధంగా చూసుకోవాలని,ఇన్ పేషెంట్ పెంచాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ , హెల్త్ సూపర్వైజర్ రామచంద్ర, ఆశా నోడల్ పర్సన్ ఎండి శుక్ర, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# కాశ్మీర్‌లో కొనసాగుతున్న గాలింపు

## కుప్వారాలో ఉగ్రస్థావరం గుర్తింపు

## భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం

శ్రీనగర్,ఆగస్ట్5 (నీలగిరి వార్త):

జమ్మూకశ్మీర్‌లో భద్రతా దళాలు ముమ్మరంగా ఆపరేషన్లు చేపడుతున్నాయి. తాజాగా కుప్వారాలో ప్రాంతంలో ఉగ్ర స్థావరాన్ని గుర్తించారు. దీనిలో పెద్దసంఖ్యలో ఆయుధాలు ఉన్నాయి. ఈ ఆపరేషన్‌కు నాగ్ని టాప్ అని పేరుపెట్టారు. పక్కా సమాచారం మేరకు సైన్యం, జమ్మూ కశ్మీర్ పోలీసులు, బీఎస్‌ఎఫ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. ఈ విషయాన్ని చినార్ కోర్ 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేసింది. ఇక్కడ ఒక తుపాకీ, 12 గ్రనేడ్లు, రెండు మ్యాగ్జైన్‌లు, ఇతర పేలుడు పదర్థాలు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే కుల్గాంలో నాలుగు రోజులుగా జరుగుతున్న ఆపరేషన్ అఖాల్‌లో ఇప్పటివరకు ముగ్గురు ఉగ్రవాదులను దళాలు మట్టుబెట్టిన విషయం తెలిసిందే. మంగళవారం ఐదో రోజు కూడా ఇది కొనసాగుతోంది. ఇక 'ఆపరేషన్ మహాదేవ్'లో పహల్గాం నరమేధానికి పాల్పడిన ఉగ్రమూకను మట్టు-పెట్టిన కొన్ని రోజుల్లోనే ఈ సైనిక చర్యలు చోటు-చేసుకోవడం గమనార్హం. జులై 30వ తేదీన ఆపరేషన్ శివ్‌శక్తిలో ఇద్దరు చొరబాటు- దారులను భద్రతా దళాలు హతమార్చాయి. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దయి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా భారీ ఆయుధ డంప్ దొరకడం గమనార్హం.

# పిల్లలను అమ్మే గ్యాంగులతో నమ్రతకు లింక్

## నమ్రత పోలీస్ కస్టడీలో

## పలు విషయాలు వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్5(నీలగిరి వార్త):

సృష్టి అక్రమ సరోగసీ, ఐవీఎఫ్ శిశువుల కొనుగోలు కేసులో అరెస్టయిన డాక్టర్ నమ్రత ఐదు రోజుల కస్టడీలో పోలీసులు కీలక విషయాలను రాబట్టారు. పిల్లల్ని అమ్మే గ్యాంగులతో కూడా డాక్టర్ నమ్రతకు సంబంధాలు ఉన్నట్లు- విచారణలో తేలింది. మహారాష్ట్ర, అహ్మదాబాద్, ఆంధ్రాకు చెందిన పిల్లల్ని కిడ్నాప్ చేసే ముఠాలతో నమ్రతకు లింకులు ఉన్నాయి. పిల్లల్ని కొని అమ్ముతున్న నందిని, హర్ష, పవన్‌లతో సంబంధాలు ఉన్నట్లు పోలీసుల కస్టడీలో వెల్లడైంది. గతంలోనూ పిల్లల్ని అమ్ముతూ నందిని ,హర్ష, పవన్ అరెస్ట్ కావడం గమనార్హం. ఒక్కొక్క పిల్లాడిని 3 నుంచి 5 లక్షల రూపాయలు ఇచ్చి డాక్టర్ నమ్రత కొనుగోలు చేసినట్లు- తెలిసింది. ఐవీఎఫ్ కోసం వచ్చే దంపతులను సరోగోసి వైపు మళ్లించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు- కస్టడీలో నమ్రత నిజం బయటపెట్టింది. నందిని, హర్ష, పవన్.. కలిసి కొన్ని ఏళ్ల నుంచి పిల్లల్ని అమ్ముతున్న గ్యాంగ్‌గా ఏర్పడ్డారు. హైదరాబాద్‌లో మరొక నాలుగు సెంటర్లకు కూడా పిల్లల్ని అమ్మినట్టు పోలీసులు గుర్తించారు. పెట్టీ- కేర్, హెడ్జ్ ,ఒయాసిస్, సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్లకు పిల్లలను అమ్మినట్లు- విచారణలో తేలింది. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ఉన్న పలు ఫెర్టిలిటీ- సెంటర్లతో ఈ ముఠాకు సంబంధాలు ఉన్నాయి. పిల్లల అమ్మకాలతో పాటు- యువతి, యువకులను ఈ గ్యాంగ్ ట్రాప్ చేసింది. యువతి, యువకుల వీర్యకణాలు, అండాలను సేకరించి అమ్ముకుంది. డాక్టర్ నమ్రత పెద్ద ఎత్తున ఈ గ్యాంగ్‌కు డబ్బులు ముట్ట జెప్పినట్లు- కస్టడీలో బయటపడింది. డాక్టర్ సదానందం సృష్టి కేసులో కీలక పాత్ర పోషించినట్లు- కూడా వెల్లడైంది. గాంధీ ఆసుపత్రిలో అనస్థీషియా డాక్టర్‌గా సదానందం కొనసాగుతున్నాడు. ప్రతి ఆపరేషన్ వెనుక సదానందం పాత్ర ఉన్నట్లు- పోలీసులు గుర్తించారు.

# రాహుల్ వ్యాఖ్యలు సమర్థనీయమే

## ఇండియా కూటమి పార్టీల మద్దతు

న్యూఢిల్లీ,ఆగస్ట్5(నీలగిరి వార్త):

భారత్ జోడో యాత్ర సమయంలో దేశ సైన్యంపై అనుచిత వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు సోమవారం మందలించింది. అయితే రాహుల్‌పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు నిరాధారణమైనవని, రాహుల్ వ్యాఖ్యలు సరైనవేనంటూ ఇండియా కూటమిలోని పలు పార్టీలు అభిప్రాయపడ్డాయి. జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని నొక్కి చెప్పాయి. ఈ అంశంపై ఇండియా కూటమిలోని పలు పార్టీలకు చెందిన సభాపక్ష నేతలు సమావేశమై చర్చించారు. రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది. దీన్ని అన్ని పార్టీల నేతలూ అంగీకరించారు.

# చంద్రమౌళీశ్వరుడికి భస్మహారతి

## భస్మహారతికి భక్తుల విశేష స్పందన

నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 05:

అత్యంత పవిత్రమైన,శివుడికి ప్రీతిపాత్రమైన శ్రావణమాసం సందర్భంగా బ్రహ్మశ్రీ గురురాజు శర్మ పురోహిత బృందం శ్రీ భక్త మార్కండేయ ఆలయ కమిటీల బాధ్యుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన భస్మహారతి వైభవంగా కొనసాగింది. సాక్షాత్తు ఉజ్జయినిలో నిర్వహించే కార్యక్రమము భక్తుల కోసం నారాయణఖేడ్ పట్టణంలో మొట్ట మొదటి సారి అంకురార్పణ చేసిన బ్రహ్మశ్రీ గురురాజు శర్మ భక్తుల్లో ఆధ్యాత్మిక, భక్తి జిజ్ఞాస పెంచేందుకు తీసుకుంటున్నటు వంటి కృషి అద్భుతం, అపూర్వం ,అనిర్వచనం. నారాయణఖేడ్ పట్టణ చరిత్రలో మొదటిసారి జరిగిన భస్మహారతి కార్యక్రమం అత్యంత మహిమాన్వితమైన బ్రహ్మ సూత్రం కలిగిన ఏకైక శివలింగం నారాయణఖేడ్ పట్టణం భక్త



మార్కండేయ చంద్రమౌళీశ్వర దేవాలయంలో నిర్వహించిన భస్మహారతి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు శ్రీ చంద్రమౌళీశ్వరుడు మహాకాలుడి రూపంలో దర్శనం ఇచ్చారు. కార్యక్రమంలో లలితాంబికా దేవి ఆలయ వ్యవస్థాపకులు శ్రీ పంతులు, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు కొక్కుల శంకర్ జ్యోత్స్న దంపతులు శ్రీ సంగమేశ్వర షాపింగ్ మాల్ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



# విశ్వంభరలో ఆషిక రంగనా- పోస్టర్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న భారీ విజువల్ ఎక్స్‌పీరియెన్స్ మూవీ 'విశ్వంభర'. యంగ్ డైరెక్టర్ వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఫాంటసీ డ్రామా, ఇప్పటివరకు వచ్చిన ప్రతి అప్డేట్‌తో భారీ హైప్ క్రియేట్ చేస్తోంది. ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ నుంచి స్పెషల్ ట్రీట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్న ఆషిక రంగనాథ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌కి వచ్చిన స్పందన చూస్తుంటే.. ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. పోస్టర్ అదిరిపోయింది, ఆషిక కళ్ళలో మ్యాజిక్ ఉంది, విశ్వంభరకు మరో హైలైట్ ఆమె అవుతుందని ఫిక్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఆమె అందాన్ని, క్యారెక్టర్ డెప్త్‌ను హైలైట్ చేస్తోంది. చిరు సరసన త్రిషతో పాటు-, సెకండ్ హీరోయిన్ ఈ కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్ నటిస్తోంది. ఈ సినిమాను అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్న యూవీ క్రియేషన్స్, ప్రమోషనల్ స్ట్రాటజీలో కూడా కొత్తదనం చూపించబోతున్నారు. బర్త్ డే పోస్టర్‌తో మొదలైన ఈ ప్రమోషన్ రన్ ఇక నుంచి రెగ్యులర్‌గా సాగనుందని సమాచారం. భారీ సెట్‌లు, విజువల్ ఎఫెక్ట్స్, మైథలాజికల్ టచ్‌తో కూడిన ఈ సినిమాను వినాయక చవితి లేదా దసరా సీజన్లో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అంతే కాదు ఎం.ఎం.కీరవాణి అందిస్తున్న సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్, రీసెంట్ గా 'హరి హర వీరమల్లు' వంటి సినిమాల్లో తన వర్క్‌కి ఇంటర్నేషనల్ గుర్తింపు తెచ్చుకున్న కీరవాణి.. ఇప్పుడు 'విశ్వంభర'కి సంగీతం అందిస్తుండటంతో మ్యూజిక్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి

## ఉస్తాద్‌లోపవన్ షెడ్యూల్ పూర్తి

### దర్శకుడు హరీష్ శంకర్ వెల్లడి

పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి దర్శకుడు గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో పవన్‌కు సంబంధించిన షెడ్యూల్ పూర్తయినట్లు- తెలుపుతూ ఓ ప్రత్యేక ఫొటో పంచుకున్నారు. ఇటీవలే 'హరిహర వీరమల్లు'తో పలకరించిన పవన్‌కల్యాణ్ అదే జోష్‌తో ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్'ను పూర్తి చేశారు. ఆయన సపోర్ట్ వల్లే ఈ షెడ్యూల్ త్వరగా పూర్తయినట్లు- హరీశ్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌పై ప్రశంసలు కురిపించారు. మాటిస్తే నిలబెట్టుకోవడం, మాట మీదే నిలబడడం.. మీరు పక్కనుంటే కరెంట్ పాకినట్లే అంటూ ఆయనతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఈ రోజును తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని దర్శకుడు తెలిపారు. పవన్ ఎనర్జీ సినిమాకు మరింత పవర్‌ను ఇచ్చిందన్నారు. సపోర్ట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం హరీశ్ షేర్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో పవన్ సింపుల్ లుక్‌లో కనిపించడంతో అభిమానులు షేర్ చేస్తున్నారు. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్ – హరీశ్‌శంకర్) కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టు-కున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. దేవీశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పవన్ 'ఓజీ'లో నటిస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఇది రానుంది.

## పృథ్వీరాజ్‌ను వదిలి షారూఖ్‌కు అవార్డా

### జాతీయ చలనచిత్ర అవార్డులపై విమర్శలు

జాతీయ చలన చిత్ర పురస్కారాల జాబితాలో ఉత్తమ నటుడి ఎంపికపై విమర్శలు వస్తూనే ఉన్నాయి. 2023లో విడుదలైన సినిమాలకు గాను ఉత్తమ నటుడుగా బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్, ఉత్తమ సపోర్టింగ్ నటుడిగా విజయ రాఘవన్, బెస్ట్ సినిమాగా భగవంత్ కేసరి సినిమాలు అవార్డ్స్ అందుకున్నాయి. అలాగే వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని విజేతలుగా ప్రకటించింది నేషనల్ అవార్డ్స్ జ్యూరీ. అయితే ఈ అవార్డ్స్ నేషనల్ జ్యూరీకి తలనొప్పులు తెచ్చింది. 2023 బెస్ట్ యాక్టర్ గా జావాన్ సినిమాకు గాను షారుక్‌కు ఈ అవార్డు ప్రకటించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. అదే ఏడాదిలో మళయాళంలో పృధ్వి రాజ్ సుకుమారన్ హీరోగా ఆడు జీవితం అనే సినిమా వచ్చింది. ఈ సినిమాలో పృధ్వి రాజ్ నటనకు అవార్డు దక్కకపోవడంతో జ్యూరీపై విమర్శలు వచ్చాయి. వాస్తవంగా చూస్తే ఆడుజీవితంలో పృధ్వి రాజ్ సుకుమారన్ నటన అద్భుతంగా ఉంటుంది. బ్రతుకు తెరువుకు దుబాయ్ వెళ్లిన ఓ సామాన్యుడు అక్కడ ఎడారిలో అనుభవించిన నరకం అనుభవించే క్యారక్టర్ లో పృధ్వి రాజ్ అద్భుతంగా నటించాడు. ఇక జవాన్ సినిమాలో షారుక్ నటన గొప్పగా ఏమి ఉండదు. ఓ రొటీన్ రెగ్యులర్ కమర్షియాల్ సినిమాలో ఎలా ఉంటుందో అలా ఉంటుంది. ఈ విషయమై నేషనల్ జ్యూరీని ప్రశించగా జ్యూరీ సభ్యుడు ప్రదీప్ నాయర్ స్పందించారు. ఆడు జీవితంలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటన ఆర్టిఫిషయల్ గా ఉంటుంది. సహజత్వ లేదని జ్యూరీ ఛైర్‌పర్సన్ అశుతోష్ గోవారికర్ తో పాటు సహా జ్యూరీ సభ్యులు పలువురు భావించడంతో పృథ్వీరాజ్ కు అవార్డు దక్కలేదని తెలిపారు. ఈ వ్యాఖ్యలపై నెటిజన్స్ ఫైర్ అవుతున్నారు. స్వప్రయోజనాల ముందు ఎంతటి అద్భుతమైన నటన కనబరించిన ఇలానే ఉంటుందని కామెంట్స్ వినిపిస్తున్నాయి.






## సినిమా ఫెయిల్యూర్‌కు రివ్యూలు కూడా ఓ కారణం

### హీరోయిన్ మృణాళ్ ఠాకూర్

ఏదైనా ఒక సినిమా వచ్చిందంటే చాలు.. యూట్యూబ్ రివ్యూల, ట్విట్టర్ కామెంట్స్, ఇన్‌స్టా రీల్స్‌తో మైండ్ బ్లాక్ అంటూ ఇష్టం వచ్చిన రివ్యూ ఇస్తున్నారు. అసలు సినిమా ఎలా ఉందో తెలిసేలోపే.. 'ఫ్లాప్', 'ఓవరాక్టింగ్', 'బోర్' అంటూ ట్యాగ్‌లతో దండం పెట్టి ప్రేక్షకుల అభిప్రాయాలను దారి తప్పిస్తున్నారు ఈ ట్రెండ్‌పై ఇప్పటికే పలువురు హీరోలు, నిర్మాతలు నిప్పులు చెరిగారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ- మృణాల్ ఠాకూర్ కూడా ఇదే విషయంపై స్పందించింది. ఇటీవల బాలీవుడ్ లో మృణాల్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' విడుదలైన మిశ్రమ స్పందన అందుకుంది. ఈ క్రమంలో మృణాల్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఫ్యాన్స్‌తో చిట్ చాట్ నిర్వహించారు. ఇందులో ఓ అభిమాని.. నేను నెగిటివ్ రివ్యూలు చూసి 'సన్ ఆఫ్ సర్దార్ 2' సినిమా చూడలేదు అంటూ కామెంట్ చేశాడు. దీనిపై ఆమె స్పందిస్తూ.. చాలా రివ్యూలు తప్పుదారి పట్టించేవిగా ఉంటున్నాయి. అందుకే రివ్యూలను నమ్మకుండా, మీరే సినిమా చూసి ఓ అభిప్రాయం ఏర్పరచుకోవాలి. ఒక్కోసారి సినిమా ఫెయిల్యూర్‌కి రివ్యూలే కారణం అవుతాయి అంటూ కుండ బద్దలు కొట్టేసింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రివ్యూలు చూసి ప్రేక్షకులు సినిమాకు వస్తే.. అసలు సినిమా ఆత్మను చూడక ముందే దాన్ని ఖండించేసినట్లే అవుతుందని ఇండస్ట్రీలో చాలామంది నిపుణులు కూడా చెబుతున్నారు. అయిన కూడా వారి ఆగ డాలు ఆగడం లేదు.

# మృణాల్ ప్రేమలో ధనుష్

## చక్కర్లు కొడుతున్న రూమర్స్

కోలీవుడ్ స్టార్ ధనుష్ ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితంలోనూ మీడియా దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇటీవలే ఆయన 'కుబేర' మూవీతో విజయం అందుకున్నాడు. ప్రస్తుతం స్వీయ దర్శకత్వంలో రూపొందుతోన్న ఇడ్లీ కడై మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాడు. హీరోగా మాత్రమే కాకుండా, దర్శకుడు, నిర్మాత, సింగర్‌గాను పేరు తెచ్చుకున్న ధనుష్ గురించి ఎప్పుడూ ఏదో ఒక రూమర్ నెట్టింట హల్‌చల్ చేస్తూనే ఉంటుంది. కొద్ది రోజుల క్రితం ధనుష్ సూపర్‌స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్యతో 18 ఏళ్ల పెళ్లి జీవితానికి ముగింపు పలికిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ధనుష్ పేరుతో పలు కథనాలు వెలువడుతున్నాయి. ఒకప్పుడు మీనాతో పెళ్లి వార్తలూ అని చక్కర్లు కొట్టాయి. అయితే మీనా వాటిని ఖండిస్తూ, అలాంటి సంబంధమే లేదు, మా పాపను బాధించకండి అంటూ స్పందించారు. ఇప్పుడు బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్‌తో ధనుష్ ప్రేమలో ఉన్నట్టు కథనాలు వెలువడుతున్నాయి. మృణాల్ పుట్టినరోజు వేడుకలో ధనుష్ ఆమెతో సన్నిహితంగా కనిపించడంపై, వీరిద్దరి మధ్య స్పెషల్ బాండ్ ఉందని టాక్ స్పీడ్‌గా స్ప్రెడ్ అయింది. చేతులు పట్టుకుని మాట్లాడుకుంటున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో లవ్ గాసిప్‌కు బలం చేకూరింది. ఇక మృణాల్ బర్త్ డే రోజే ధనుష్ ముంబైకి ప్రత్యేకంగా విమానంలో వెళ్లడం, మృణాల్, అజయ్ దేవగన్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' స్పెషల్ స్క్రీనింగ్‌కు హాజరవ్వడం ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది. ధనుష్, మృణాల్ గతంలోను జంటగా కనిపించారు. జూలై 3న, రచయిత్రి-నిర్మాత కనికా ధిల్లన్ ధనుష్ తదుపరి చిత్రం 'తేరే ఇష్క్ మే' కోసం ఏర్పాటు- చేసిన పార్టీలో మృణాల్ సందడి చేసింది. కనికా షేర్ చేసిన ఫొటోల్లో మృణాల్, ధనుష్ సినిమా యూనిట్ తో కలిసి చిరునవ్వులు చిందిస్తూ ఫోటోలకు ఫోజులివ్వడంతో అప్పటి నుండే వీరిద్దరు డేటింగ్ చేస్తున్నారన్న రూమర్స్ గట్టిగా వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు ధనుష్ కానీ, మృణాల్ కానీ ఈ వార్తలపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం వీరిద్దరిపై రకరకాల కామెంట్లు- కొనసాగుతున్నాయి.

